www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 130 | శుక్రవారం 29, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






2లో

## ఢిల్లీ సహా 7 విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు

దేశంలో పలు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. దేశరాజధాని ఢిల్లీ సహా 7 విమానాశ్రయా లపై బాంబులు వేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు.




2లో

## తెలంగాణలో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

ఇంటర్ బోర్డు గురువారం ఇంటర్మీడియేట్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణలో ఇంటర్మీడియేట్ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్నాయి.



# అమిత్‌షా పోస్ట్‌మార్టం



- కొత్త ప్రభుత్వం పాలన, రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చ
- ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేతలకు దిశానిర్దేశం
- వ్యక్తిగత లక్ష్యాల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేయాలి
- ముఖ్యనేతల మధ్య కోల్డ్‌వార్‌పై అమిత్ షా సీరియస్
- నేతల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో మరింత మంచి ఫలితాలు సాధించాలి
- భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు

కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై పోస్ట్‌మార్టం చేపట్టారు. గురువారం హైదరాబాద్ చేరుకున్న ఆయన శంషాబాద్ నోవాటెల్‌లో ముఖ్యనేతలతో సమావేశమయ్యారు.

# తమది ప్రజల ప్రభుత్వం

- రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రారంభం
- ఆరు గ్యారెంటీలు ప్రజల సమక్షంలో అమలు
- సంక్షేమఫలాలు అందరికీ అందుతాయి
- ఏవైనా సందేహాలుంటే అధికారులు చెబుతారు
- ఉపముఖ్యమంత్రి భట్టి

2 లో..



## తమిళ నటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్ కన్నుమూత

2 లో..



## ప్రజాపాలన ఏర్పాట్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజాపాలన ఏర్పాట్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో అభయ హస్తం – ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గోషామహల్, మంగళహాట్ డివిజన్‌లను ఎమ్మెల్యే రాజాసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ఏర్పాట్లపై ఆయన అభ్యంతరం తెలిపారు. వార్డు కార్యాలయాల్లో ప్రజలకు దరఖాస్తులు ఫామ్స్ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## 'నన్ను అలా పిలవొద్దు'.. మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు


**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**



జిల్లాలోని జైనథ్ మండలం జామినిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నన్ను మేడం అని పిలవొద్దు. సీతక్క అని పిలవండి. మేడం... మేడం అంటే దూరం అయిపోతము. అదే గుర్తు పెట్టుకోండి. సీతక్క అంటేనే మీ అక్క, మీ చెల్లిలాగా కలిసి పోతాం. పదవులు శాశ్వతం కాదు.. విలువలు, మంచి పనులే శాశ్వతం. కాంగ్రెస్ పాలన అంటే గడీల పాలన కాదు, గల్లీ బిడ్డల పాలన. ప్రజలకు ఏ అవసరం ఉన్నా మాతో స్వేచ్ఛగా చెప్పుకోవచ్చు" అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తుంది

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**



ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. అభయహస్తం గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరుగుతోంది. సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు.

## విష్ణుకు కన్నీటి వీడ్కోలు

వార్త 2లో

## ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సరికాదు : ఎండీ వీసీ సజ్జనార్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఆర్టీసీ సిబ్బందిపై ప్రయాణికులు దాడులు చేయడం సరికాదని టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. మహాలక్ష్మి స్కీమ్ అమల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని దూషించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలను ఆర్టీసీ యాజమాన్యం ఏ మాత్రం సహించదు అని స్పష్టం చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ఈ ఘటనపై ఆయా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కూడా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సజ్జనార్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా సహకరించాలని కోరుతున్నట్లు సజ్జనార్ పేర్కొన్నారు.



# అమిత్‌షా పోస్ట్‌మార్టం

కొత్త ప్రభుత్వం పాలన, రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చ

ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేతలకు దిశానిర్దేశం

వ్యక్తిగత లక్ష్యాల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేయాలి

ముఖ్యనేతల మధ్య కోల్డ్‌వార్‌పై అమిత్ షా సీరియస్

నేతల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలి

పార్లమెంట్ ఎన్నికల్లో మరింత మంచి ఫలితాలు సాధించాలి



భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర హెూంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై పోస్ట్‌మార్టం చేపట్టారు. గురువారం హైదరాబాద్ చేరుకున్న ఆయన శంషాబాద్ నోవాటెల్‌లో ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు. కొత్త ప్రభుత్వం పాలన, రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చించారు. ఈ భేటీలో కిషన్‌రెడ్డి, తరుణ్‌చుగ్, డీకే అరుణ, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్, మురళీధర్‌రావు, గరికపాటి, చాడా సురేష్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో గతం కంటే స్థానాలు, ఓట్ షేర్ పెరిగినప్పటికీ మరింత మెరుగ్గా రావాల్సిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత మంచి ఫలితాలు సాధించాలని నేతలకు సూచించారు. బీజేపీ ముఖ్యనేతల మధ్య కోల్డ్‌వార్‌పై అమిత్ షా సీరియస్ అయ్యారని తెలుస్తోంది. వ్యక్తిగత లక్ష్యాల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేయాలని హితవు పలికారని సమాచారం. సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శలకు దూరంగా ఉండాలని కోరినట్టు తెలుస్తోంది. నేతల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలని కిషన్‌రెడ్డిని ఆదేశించారు.

**బీజేపీ శాసనసభ పక్షనేత ఎంపికపై చర్చ..**

బీజేపీ శాసనసభ పక్షనేత ఎంపికపై అమిత్ షా సమావేశంలో చర్చ జరిగింది. బీసీ సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో ఫ్లోర్ లీడర్‌గా బీసీ ఎమ్మెల్యే ఉంటే బావుంటుందని అమిత్ షా అభిప్రాయపడ్డట్టు తెలుస్తోంది. కాగా ఈ రేసులో బీసీ ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల్ శంకర్ ఉన్నారని సమాచారం. ఒకవేళ రెడ్డి సామాజికవర్గానికి అవకాశం ఇవ్వాలనుకుంటే రేసులో ఏలేటి మహేశ్వరరెడ్డి, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఉండే అవకాశం ఉంది.

# తమది ప్రజల ప్రభుత్వం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రారంభం

ఆరు గ్యారెంటీలు ప్రజల సమక్షంలో అమలు

సంక్షేమఫలాలు అందరికీ అందుతాయి

ఏవైనా సందేహాలుంటే అధికారులు చెబుతారు

ఉపముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతున్నది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్‌లో కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ప్రజలకు అభయహస్తం దరఖాస్తులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నామన్నారు. తమది ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వమని చెప్పారు. ఈ రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. ఎవరూ ఇబ్బంది పడాల్సిన పనిలేదని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. సంక్షేమ ఫలాలు అందరికి అందేలా చూస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారం టీలను తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. బంజారా హిల్స్ సీఎంటీసీలో ప్రజాపా లన కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవ రి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలుంటే అధికారులతో సమాచారం తీసుకోవాలన్నారు. ప్రజల వద్దకే పాలన పేరుతో ఈ కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

## ఢిల్లీ సహా 7 విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

దేశంలో పలు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. దేశరాజధాని ఢిల్లీ సహా 7 విమానాశ్రయా లపై బాంబులు వేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. ఢిల్లీ, జైపూర్, లక్నో, చండీగఢ్, ముంబై, చెన్నై, అమ్మదాబాద్ ఎయిర్‌పోర్టులపై బాంబు దాడి చేయబోతున్నట్లు ఈమెయిల్ ద్వారా బెదిరించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. బుధవారం రాత్రి 10:23 గంటల సమయంలో బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు పేర్కొన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు స్థానిక పోలీసుల సాయంతో ఆయా విమానాశ్రయాల్లో తనిఖీలు చేపట్టారు. అయితే, ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలూ కనిపించలేదు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## తమిళ నటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్ కన్నుమూత

**చెన్నై, అక్షిత ప్రతినిధి :**

తమిళ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయకాంత్ కన్నుమూశారు. శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. పరీక్షల్లో ఆయనకు కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు తమిళనాడు ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రకటించారు. 71 ఏండ్ల విజయకాంత్ ఏడాది కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 18న జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. చికిత్స అనంతరం కోలుకుని డిసెంబర్ 11న ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పుడే ఆయన మరణించారనే వార్తలు నెట్టింట షికారు చేశాయి. అయితే ఆ వదంతులను ఆయన సతీమణి ప్రేమలత కొట్టిపారేశారు. అయితే రెండు వారాలు గడువకముందే ఆయన కొవిడ్ బారినపడటం, మరోసారి శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన విజయకాంత్.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లో సైతం అడుగుపెట్టారు. 2005లో డీఎండీకే పార్టీని స్థాపించారు.

## 29న మేడిగడ్డకు తెలంగాణ మంత్రులు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు కలిసి డిసెంబరు 29న మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి మంత్రులు మేడిగడ్డకు బయలుదేరుతారు. బ్యారేజీ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వివరాలు.. ప్రాజెక్టు వ్యయం, దాన్ని కట్టడం ద్వారా జరిగిన లాభ, నష్టాలపై వివరణ ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన విద్యుత్తు, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సమస్యలు, వాటి పరిష్కారాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు, సబ్ కాంట్రాక్టర్లు, నిర్మాణంతో సంబంధం ఉన్న అందరూ సమావేశంలో పాల్గొనే విధంగా సమాచారం అందించాలని ఈఎన్సీని మంత్రులు ఆదేశించారు.

## తెలంగాణలో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఇంటర్ బోర్డు గురువారం ఇంటర్మీడియేట్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణలో ఇంటర్మీడియేట్ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ మరియు వొకేషనల్ కోర్సులు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నారు. రెండో శనివారం, ఆదివారాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. రెండు సెషన్లలో ప్రాక్టికల్స్ జరుగుతాయని%ా% ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఫిబ్రవరి 16వ తేదీన ఉంటుందని వెల్లడించారు.

# విష్ణుకు కన్నీటి వీడ్కోలు













## పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు (కోటేశ్వర్ రావు)అంత్యక్రియలు పట్టణంలోని బాపూజీనగర్ లో గల వైకుంఠ ధామ లో గురువారం నిర్వహించారు. అంతకుముందు విష్ణు పార్థివ దేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు, బంగారుగడ్డ లోని ఆయన నివాసం నుంచి బాపూజీనగర్ వైకుంఠధామ%శీ% వరకు అంతిమయాత్ర కొనసాగింది. కడసారి తమ అభిమాన నాయకుడిని చూసెందుకు బిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ మంత్రి, సూర్యపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ శాసన సభ్యులు భాస్కర్ రావు, ఆయన కుమారులు నల్లమోతు చైతన్య, సిద్దార్థలు పాడె మోశారు, దారి పొడవున అభిమానులు బాణాసంచా కాలుస్తూ, పూలు చల్లుతూ విష్ణుకి కన్నీటి వీడ్కోలు పలికారు. జోహార్ విష్ణు అన్నా అంటూ నినాదాలు చేసారు.

## ప్రజా పాలన లో పాల్గొన్న కౌన్సిలర్. శంకర్ చౌహాన్ నాయక్..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం. దుందిగల్ పురపాలక పరిధి దుండిగల్ తండా టూ.27వ వార్డు దుందిగల్ తాండ 1లో తెలంగాణ ప్రభుత్వం.నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ.కార్యక్రమంలో ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన ధరఖస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. భీమ్ సింగ్. మహిళ మండలి అధ్యక్షురాలు మెగావత్ శాంత.రవి.నాయక్. పురపాలక.అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...



## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**చేర్యాల,డిసెంబర్ 28 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం చేర్యాల మున్సిపల్ పట్టణంలోని12 వార్డులలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఇట్టి కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు లో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, కమిషనర్ రాజేంద్ర కుమార్ తో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారుల నుండి అప్లికేషన్లను తీసుకోవడం జరిగింది. మిగతా వార్డులలో ప్రజా పాలన కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు మరియు మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై దామోదర్,వార్డ్ ఆఫీసర్లు,ఆర్ పిలు, మరియు అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, పోలీసు సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక వార్డుల ప్రజలు పాల్గొన్నారు.


## డిసెంబర్ 30న జనగామ కోర్టులో జాతీయ లోక్ అదాలత్..!

ఇరు వర్గాలు రాజీ పడితే ఎలాంటి కేసులైన కొట్టివేయబడతాయి...!!

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ డి. రవీంద్ర శర్మ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగాం( కోర్ట్ ), 30-12-2023 శనివారం రోజున మన జనగామ జిల్లాకోర్టులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో... జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగుతుంది అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ప్రధాన జిల్లా కోర్టు న్యాయమూర్తి డి. రవీంద్ర శర్మ , కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ తెలియజేశారు. దానిలో భాగంగా సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసులలో రాజీపడదగ్గ చెక్ బౌన్స్ క్రిమినల్ , సివిల్ వివాహ



కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, బ్యాంకు కేసు లు ,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇతర కేసులను కూడా పరిష్క రించుకోవాలని తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరుగుతుంది కావునా జనగామ జిల్లా ప్రజలు మీ మీ కేసులు ఏ వైనా రాజీపడాల్సినవి ఉంటే రేపు పెద్దమొత్తంలో పాల్గొని రాజీపడ దగ్గ కేసులన్నింటిని పరిష్కరించు కోవాల్సిందిగా తెలియజేశారు. 30వ తారీకు ఉదయము 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయా లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతున్నది. (జనగామ కోర్టు ప్రాంగణంలో).

# ఉన్న ఊరిలో ఉన్న బడిపై ఉన్న మమకారంతో ముందుకొచ్చిన యువత...





### మనబడి ని మనమే బాగు చేసుకుందాం.. అనే లక్ష్యంతో... అసరౌవుతున్న యువత

### గ్రామ యువకుల సహకారంతో కక్కిరేణి హై స్కూల్ కి ప్రింటర్ బహుకరణ...

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కక్కిరేణి లో ఈరోజు గ్రామ యువకుల సహాయంతో పాఠశాల విద్యాభివృద్ధి కోసం ప్రింటర్ను బహుకరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రద్యు మ్నాచారి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తము చదువుకున్న బడిని తమే బాధ్యతగా బాగు చేసుకోవాలనే దృక్పథంతో ఉన్న ఊరి మమకారంతో బడి పై ఉన్న ప్రేమతో ముందుకు రావడం అభినందనీయమని ... ఇలాగే యువత ఏకతాటిగా ఉండి విద్యార్థులను విజ్ఞానజ్యోతిలుగా తయారు చేయుటకు టెక్నాలజీ పరంగా ముందడుగు వేయుటలో యువత పాత్ర ముఖ్యంగా ఉండాలని ,అలాగే వివిధ రకాలుగా విద్య అభివృద్ధి కోసం అందరూ బాధ్యతగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే అనేక రంగాల్లో అనేక అవకాశాలు అందిపుకోవచ్చని , విద్యలో మెరుగైన అవకాశాలు శోధించి రాబట్టుకునే విధంగ యువతతో పాటు దాతృత్వం కలిగిన ప్రతీ ఒక్కరూ నిరంతరం సహకరించాలని కోరారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజన్ బాబు, భద్రయ్య , సైదులు , గ్రామ యువకులు , వేముల సైదులు, సోమనబోయిన దుఃఖేందర్ , కన్నెబోయిన యాదయ్యా , నాగరాజు , నరేష్ , విష్ణు, మెట్టు మధు , తెడ్ల రాజ్ కుమార్ , పాపని జయప్రకాష్ , నల్ల ప్రసాద్ , వేముల వెంకన్న తదితరుల పాల్గొన్నారు...

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





అక్షిత న్యూస్ నెక్కొండ :

నెక్కొండ పట్టణంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట టిపీసీసీ సభ్యులు డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ లు విచ్చేసి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.1885 లో ఏ.ఓ.హ్యూమ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ను స్థాపించారని, నాడు భారతదేశానికి స్వాతంత్రం తేవడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవ మరువలేనిదని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ఈ దేశం లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలో కి తీసుకు రావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని రాహుల్ గాంధీని భారత దేశ ప్రధానిని చేయడానికి దేశ ప్రజలు మద్దతు నివ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నాయకత్వంలో ఆరు గ్యారంటీ పతకాలను పేద ప్రజలందరికీ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్,కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి సాయికృష్ణ,మండల కార్యదర్శి గడుదాసు వేణుగోపాల్,మండల ఉపాధ్యక్షులు బానోత్ శంకర్ నాయక్,కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి,మూసిన శ్రీనివాస్, చల్ల శ్రీపాల్ రెడ్డి ,చల్ల పాపిరెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,ఆవుల శ్రీనివాస్,కునుసోతు నైజాం,మండల మైనారిటీ సెల్ నాయకుడు ఎండి.అన్వర్,యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి,సింగం ప్రశాంత్, మేజర్ గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్,రామారావు రాము,కాంగ్రెస్ నాయకులు ఈదునూరి ప్రభాకర్,కదురు సాంబయ్య, దేవనబోయిన వీరాస్వామి,సింగం కరుణాకర్, బెజ్జంకి వెంకన్న,జనగాం సాయన్న,దొమ్మటి సుధాకర్,కొత్తకొండ గణేష్, బూరుగు నరేష్, పేదకాసు మల్లయ్య, బండి శ్రీనివాస్, గడ్డం ఆనందం,ఎండీ. ఫక్రోద్దీన్ పాషా, తాల్లపెల్లి భాస్కర్, బండి చిన్ని,జన్ను రవి,ఎస్ కె. పాషా, ముద్రబోయిన శ్రీకాంత్, పెండ్యాల రాజశేఖర్, దుర్గాల అశోక్, బండారి సత్యం,సంగని వెంకన్న, కొలుకనూరి శంకర్, వడ్డే సంతోష్, బండారి అనిల్ కుమార్,దంతాల శ్యామ్, ఆరూరి మనోజ్,మురుకుంట్ల వెంకన్న,మోతే రమేష్,ఎం.నాగరాజు, జమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో బిసి అభ్యర్థుల కి సముచిత స్థానం కల్పించలేదని బి.సి ఐక్య వేదిక ధ్వజం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత సమీక్ష సమా వేశము భేరీ రామ చందర్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది . జై బీసీ అధ్యక్షులు కస్తూరి గోపాలకృష్ణ, మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు బీసీలకు న్యాయం జరగలేదని మనం రాష్ట్రవ్యాప్తంగా రథయాత్ర చేసి తమ ప్రాంతం నుండి హైదరాబాద్ వరకు న్యాయపోరాటం సాగించాలని జిహెచ్ఎంసి ఎన్నికల్లోను ఎంపీ ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా పోటీ చేసి గెలుపు మార్గాలు అన్వేషించాలని కోరారుబీసీలకు ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీ ఉండాలని అభిలాషించారు.ముఖ్య సలహాదారు డాక్టర్ సత్యనారాయణ బీసీల గురించి సమీక్ష సమావేశాలు జరగాలని గ్రామీణ ప్రాంతం నుండి బీసీలను ఏకం చేయాలని ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి బీసీ అధ్యక్షులు రామాచారి ఈ సమీక్షలో పాల్గొని ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని బీసీలను ఏకం చేయాలని రథయాత్ర ద్వారా బీసీల ఐకమత్యం పెంపొందించి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని కోరారు. బీసీ ఆర్గనైజింగ్కార్యదర్శి కనక చారి మనం జనంలో కెళ్ళి బీసీలను ఏకతాటి పైకి తీసుకొచ్చి సర్పంచ్ నుండి ఎమ్మెల్యే ఎంపీ ప్రతిదానికి బీసీలు పోటీ చేసే విధంగా చూడాలని చెప్పారు. బీసీ హైదరాబాద్ సెక్రెటరీ సెల్వరాజ్ మాట్లాడుతూ మనకు ఐకమత్యమే బలం సమస్యల మీద పోరాటం చేస్తూ జనంలోకి వెళ్లాలని కోరడం జరిగింది. హైదరాబాద్ సిటీ నుంచి స్టార్ట్ కావాలని చెప్పారు. బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీలను ఏం చేస్తూ యూత్ మహిళలను కూడా ఇన్వాల్వ్ చేస్తూ ఉద్యమం ఉధృతం చేద్దామని ఎన్నికల్లో పాల్గొనడమే ముఖ్య ఉద్దేశం గెలుపే మనకు ముందుకు నడిపిస్తుంది అని చెప్పడం జరిగింది.



## మియాపూర్ డివిజన్‌లో ప్రజా పాలన కార్యక్రమం



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపటినటువంటి ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని అర్ బి ఆర్ అపార్ట్మెంట్స్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ప్రజారంజకంగా పరిపాలన సాగించడానికి కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయ పద్దతులను పాటిస్తూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిత్త శుద్ధి తో అందించడానికి కృత నిశ్చయంతో ఉందని దానికి కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు,నాయకులు కూడా ప్రభుత్వ కార్యక్రమాల లో భాగస్వాములు అవ్వాలని ఈ సంధర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, నడి మింటి కృష్ణ, తాండ్ర. రామచందర్ గౌడ్, మన్నే విజయ్ ముదిరాజ్, దోర్నాల రవికుమార్ గౌడ్, ఆసిఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజన్ లో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ లో పారదర్శకంగా వ్యవహరించాలి. బిజెపి నేత బోయిని మహేశ్ యాదవ్



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

గురువారం రోజున హఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లో భాగంగా అన్ని కేంద్రాలని పరిశీలించిన తరువాత జోనల్ కమిషనర్ కి మరియు డిప్యూటీ కమిషనర్ కి కలిసి మదినగూడ లో ఒక దరఖాస్తు స్వీకరణ కేంద్రం నీ ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది, కొందరు జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు ఇట్టి దరఖాస్తు ఫారంలాన్ని వంద రూపాయలకు విక్రయిస్తున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అదేవిధంగా అన్ని కేంద్రాలలో అప్లికేషన్ ఫారంస్ అందుబాటులో ఉంచవలసిందిగా విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ బాబు రెడ్డి, ఓబీసీ నాయకులు రవి ముదిరాజ్, అశోక్ నాయి, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ సలీం, రాజ్ కుమార్, బాబు, కృష్ణంరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనగామ నియోజకవర్గంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న..! జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ నియోజకవర్గంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు జనగామ మండలం పెంబర్తి గ్రామం, వడ్లకొండ, బచ్చన్నపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. జనగామ పట్టణంలోని 2, 11 ,20 ,22వ వార్డులలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల



తర్వాత అధికారంలోకి రాగానే తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి రాగానే వందరోజులలోపు సమయం ఉన్నా కూడా ముందుగానే అన్ని పథకాలను అమలు చేస్తుందని, అర్హులైన వారందరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన,గడీల పాలన పోయి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజా పాలన కార్యక్రమంలో పలు పట్టణాల నుంచి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ కన్న కలలను సాధించుకుందాం.



సిద్దిపేట డిసెంబర్ 28 న్యూస్.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా పార్టీ జెండా ను డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి ఆవిష్కరించడం జరిగింది, ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కన్న కలలను సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాధించుకుందామని అన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరాగాంధీ కుటుంబం కన్న కలలను త్వరలోనే తెలంగాణలో అమలు చేసుకుందామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ధనిక రాష్ట్రమని చెప్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్ళి ప్రజల నెత్తిపై పెను భారాన్ని మోపారని అన్నారు. అనవసరపు ఖర్చులతో రాష్ట్రాన్ని ఆగం పట్టించాలని త్వరలోనే ఆ కుటుంబం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ గంప మహేందర్ ముద్దం లక్ష్మి జీవన్ రెడ్డి వంటేరు నరేందర్ రెడ్డి నాయిని నరసింహారెడ్డి మార్క సతీష్ గౌడ్ దాసరి రాజు గయాజుద్దీన్ మజార్ మాలిక్ మధు రాశేద్ వహాబ్ అజ్మత్ హర్షద్ కాజా తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల గడువు నెల రోజులు పొడిగించాలి.సీపీఎం




నాంపల్లి, అక్షిత న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు గడువు తేదీని ఈనెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు మాత్రమే నిర్ణయించడం సరి అయింది కాదనినెలరోజుల గడవు పొడిగించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మండల కమిటీ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కావలసిన ఆరు గ్యారెంటీలకు నిర్ణీత గడువు ప్రకటించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని దరఖాస్తు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలని వారు కోరారు.రాజకీయ జోక్యం లేకుండా అర్హులు అయిన పేదలకు అందే విదంగా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొంటున్నప్పటికి అధికారులు మాత్రం ఈనెల 28 నుండి జనవరి 6 తారీకు వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని చెప్పడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుందని వారన్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు ఒకరోజు సాధ్యం కాదు కాబట్టి దరఖాస్తు స్వీకరణకు నెల రోజులు సమయం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లెటి వెంకటయ్య,తదితరులు పాల్గొంటారు.

## అత్తూరి సిద్దయ్య కుటుంబానికి అండగా ఉంటాం..!

### పదివేల ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవలూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆత్కూరు సిద్దయ్య తండ్రి బాల సిద్ధయ్య చనిపోవడం జరిగినది. వారి కుటుంబాన్ని కొడవటూరు గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫూర్ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబానికి అన్ని విధాల అండదండలుగా ఉంటామని మనోధైర్యాన్ని తెలిపి 10000/- పదివేల రూపాయల ఆర్దిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మినలాపురం కనకయ్య, చెట్టే ఐల య్య, చెట్టే రాములు, పుర్మ రామ్ రెడ్డి, కందారం కనక చారి, దండుగుల యాదగిరి, కట్ట మల్లయ్య, కట్ట సిద్దయ్య, ఆత్కూరి నాగరాజు, గంగ%శీ% మహేష్ రెడ్డి, నడి గోట్టు అంజి, ఆత్కూరు వెంకటయ్య, దాసారం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం..

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



యువకుడు అదృశ్యమైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది. ఎస్సై మౌనిక తెలిపిన వివరాల ప్రకారం ... అత్తాపూర్ లో ఉన్న పత్రిక ఆఫీస్ మీటింగ్ కు పాల్గొన్న శానగొండ చిరంజీవి వయసు (39),తన స్వగ్రామం బోగారం, రామన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా కు తిరిగి వెళ్లే క్రమంలో గతవారం డిసెంబర్ 21 గురువారం రోజున రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో అదృశ్యమయ్యాడని తన మిత్రుడు శేఖర్ స్థానిక రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాజేంద్రనగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మౌనిక తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఈ నెంబర్ కు 9705151885 సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# సంక్షోభంలో కూరుకుపోతున్న భారతీయ వైద్యరంగం

మనదేశంలో మూడు, నాలుగు దశాబ్దాల క్రితం, వైద్య రంగంలో సంక్షోభం అంటే తగిన సంఖ్యలో వైద్యులు అనుబంధ సిబ్బంది లేకపోవడం మూలాన రకరకాల జబ్బులు విజంభించడం%ూ% మౌలిక వసతులు లేక వైద్యరంగం పూర్తిస్థాయిలో పనిచేయలేక పోవడంగానే అందరికీ తెలుసు. అయితే ప్రైవేట్ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు గాను కావలసిన హాస్పిటల్ పడకల సంఖ్యను తగ్గించడంతో పాటు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన నిబంధనలు సడలించడంతో ఇబ్బడిముబ్బడిగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలు పుట్టుకొని వచ్చాయి. ఇంకా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు



ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చెయ్యాలి అనే విధానపరమైన నిర్ణయంతో మరిన్ని మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. ఎంబీబీఎస్ సీట్లతో పాటు, పోస్ట్ గ్రాడ్యుయేషన్, సూపర్ స్పెషాలిటీ మెడికల్ సీట్లు కూడా చాలా ఎక్కువగా పెరిగాయి.

2021 నవంబర్ నాటికి మనదేశంలో 13 లక్షల మంది డాక్టర్లు భారత మెడికల్ కౌన్సిల్ తో రిజిస్టర్ అయి ఉన్నారు. ప్రస్తుతం మనదేశంలో పదివేల మంది ప్రజలకు 13 మంది వైద్యులు (వెయ్యికి 1.3 డాక్టర్స్ ) అందుబాటులోకి వచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించే వెయ్యి జనాభాకు ఒక డాక్టరు కంటే ఇప్పటికే ఇక్కడ ఎక్కువగా డాక్టర్లు ఉన్నారు. 2009 సంవత్సరంలో దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య 35,000 కాగా, 2023 నాటికి అది 1 లక్షా 8,500 సీట్లకు చేరుకొంది. వీటిలో దాదాపు సగం ప్రైవేటు కాలేజీలవి. సగం ప్రభుత్వ మెడికల్ కాలేజీలవి. అనగా 13,000 మంది ప్రజలకు ఒక ఎంబీబీఎస్ సీటు చొప్పున అందుబాటులోకి వచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో వైద్యులు ఉన్నప్పటికీ, మన దేశంలోనే అత్యధికంగా ఉండే అనేక సాంక్రమిక వ్యాధుల విషయంతో సహా ఏ జబ్బుకీ%ూ% ప్రపంచం అంతా అనుసరించగల ఏ వైద్య చికిత్స మార్గదర్శకాలనూ%ూ% మన వైద్యులు రూపొందించకపోవడం అవమానకరమైన విషయం. దీనితోనే మన వైద్యుల, చదువుల నాసితనాన్ని తెలుసుకోవచ్చు.

2025 %--% 26 నుండి పది లక్షల మందికి 100 ఎంబీబీఎస్ సీట్లు చొప్పున అందుబాటులోకి తేవాలని నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయించింది. అంటే పదివేల మంది ప్రజలకు ఒక ఎంబీబీఎస్ సీటు%ూ% రెండవ బ్యాచ్ బయటికి వచ్చే సరికల్లా 5000 మంది జనానికి ఒక ఎంబిబిఎస్ సీట్ అవుతుంది%ూ% మరో బ్యాచ్ బయటకు వస్తే 2500 మందికి ఒక వైద్యుడు అవుతాడు. అలా రాను రాను తక్కువ మంది ప్రజలకి ఎక్కువ మంది డాక్టర్లు కానున్నారు. వీరంతా ఇప్పటికే ఉన్న డాక్టర్లకు అదనం. రానున్న సంవత్సరాలలో డాక్టర్లకు తగినంత మంది పేషెంట్లు వచ్చే అవకాశాలు తక్కువ. గతంలో మన రాష్ట్రంలో ఇదేవిధంగా ఇబ్బడి ముబ్బడిగా వచ్చిన బిఈడి కాలేజీలు, లా కాలేజీలు, ఇంజినీరింగ్, బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజీలతో అనేకమంది ఆయా పట్టాలను పొందారు. అయితే వారిలో అనేకమంది నిర్దేశితమైన వత్తిలో కాకుండా%ూ% నిరుద్యోగులు గానూ, గుమస్తాలు %--% సూపర్వైజర్లు వంటి చిరు ఉద్యోగులుగానూ ఉండిపోవడం మనందరికీ తెలిసిందే. నిజానికి, సమాజం యొక్క అవసరాలకి మించిన సంఖ్యలో వత్తిదారులను %--% నిపుణులను తయారు చేసుకోవడం అనేది ప్రభుత్వ / సమాజ వనరులను దుర్వినియోగపరచటమే, వధా చేయడమే. తక్కువ వైద్యశాల పడకలు %--% పేషెంట్లు మాత్రమే ఎక్కువ మంది విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకోవడానికి లభ్యం కావడం ఇబ్బందికరమైన పరిణామం. అందుమూలంగానే, మన వైద్య విద్యార్థులలో ప్రమాణాలు రాను రాను తీసికట్టుగా ఉంటున్నాయి. పరీక్షలలో మంచి మార్కులు పొంది వైద్యులైన వారు కూడా, తమ విద్యార్థి కాలంలో చూడని జబ్బు ఎదురైనప్పుడు దానిని గుర్తించే పరిస్థితి అరుదు. తక్కువ మంది ఎంబిబిఎస్ స్టూడెంట్స్ కి ఎక్కువ మంది పేషెంట్లను తమ విద్యార్థి దశలోనే పరీక్షించే అవకాశం ఉండి తీరాలి. అప్పుడు మాత్రమే తమ ప్రాంతంలోనూ, దేశంలోనూ తలెత్తే అనేక రకాల జబ్బులను చూసే అవకాశం ఉంటుంది. తదుపరి వత్తిలో రాణించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించగల అవకాశాలు ఉంటాయి. వైద్య వత్తి అనేది ప్రధానంగా పేషెంట్లను చూసి, పరీక్షించి తెలుసుకొనేది, పుస్తకాలలో చదివి నేర్చుకొనేది కాదు. పేషెంట్ యొక్క లక్షణాలను తెలుసుకొని, చిహ్నాలను గుర్తించి, తప్పనిసరి అయిన కొన్ని రక్త %--% ఇతర పరీక్షలను చేసి వ్యాధి నిర్ధారణ చేసే 'క్లినికల్ డయాగ్నోసిస్' అనేది ఇప్పటి తరం డాక్టర్లకు దాదాపుగా తెలియదు. కేవలం పైపైన ప్రశ్నలతో, అరకొర శరీర పరీక్షతో తమ పని ముగిసింది అనుకుంటున్నారు. లెక్కకు మిక్కిలిగా పరీక్షలను సూచించి, పేషంటు పైన మోయలేని ఆర్థిక బరువుని మోపుతున్నారు. వైద్యరంగంతో సమాంతరంగానో, అంతకంటే ఎక్కువగానో వ్యాధి నిర్ధారణ (డయాగ్నొస్టిక్) రంగం పెద్ద పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. తక్కువ మంది పేషెంట్ల నుండే తమకు సరిపడా ఆదాయం సంపాదించడం కోసం, కొన్ని పెద్ద హాస్పిటల్స్ పెడధోరణులను అవలంబిస్తున్నాయని ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. కొన్ని అధ్యయనాలలో వెల్లడైన అంశాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

## పెరిగిన బ్యాంకింగ్ మోసాలు




**ముంబై,**

బ్యాంకింగ్ రంగంలో మోసాలను అరికట్టడానికి రిజర్వుబ్యాంక్, కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ సత్ఫలితాలను ఇవ్వడం లేదు కదా అంతకంతకు పెరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో బ్యాంకింగ్ రంగంలో 14,483 మోసాలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో జరిగిన మోసాల కంటే ఇది 14.9 శాతం అధికమని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన 'ట్రెండ్ అండ్ ప్రొగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2022-23 నివేదికలో వెల్లడించింది. సంఖ్య పరంగా చూస్తే భారీగా పెరిగినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం భారీగా తగ్గాయి. ఏడాది క్రితం ఆరు నెలల్లో 5,396 మోసాలు జరుగగా, వీటి విలువ రూ.17,685 కోట్లు. ఈసారి 14,484 మోసాలు జరిగితే వీటి విలువ రూ.2,642 కోట్లు అని పేర్కొంది.

## అరబిందో మరో మందుకు అమెరికా ఓకే

**హైదరాబాద్,**

అరబిందో అనుబంధ సంస్థయైన యుజియా ఫార్మా స్పెషాల్టీ లిమిటెడ్‌కు చెందిన మరో ఔషధానికి అమెరికా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సంస్థ తయారు చేసిన తీవ్రమైన ఫంగల్ ఇన్ఫెక్షన్‌ను నివారించే పోసాకోనాజోల్ ఇంజెక్షన్‌ను అక్కడి మార్కెట్లో తయారు చేయడానికి, విక్రయించడానికి అమెరికా హెల్త్ రెగ్యులేటర్‌కు అనుమతినిచ్చింది. ఈ పోసాకోనాజోల్ ఇంజెక్షన్ 300 ఎంజీ/16.7 ఎంఎల్ సింగిల్ డోజ్‌లో లభించనున్నదని కంపెనీ పేర్కొంది.




# అదరగొట్టిన మార్కెట్.. చరిత్రాత్మక రికార్డు స్థాయిలకు సూచీలు

## నాలుగో రోజూ అదరగొట్టిన మార్కెట్ సెన్సెక్స్ ఏ 72,000

**ముంబై,**

అంతర్జాతీయ ట్రెండ్ సానుకూలత, దేశీయ ఆర్థిక ఫండమెంటల్స్ బలపడుతున్న సంకేతాలతో భారత స్టాక్ మార్కెట్ మరో కొత్త చరిత్ర సృష్టించింది. వరుసగా నాలుగో రోజూ బలమైన ర్యాలీ జరిపింది. బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్ తొలిసారిగా 72,000 పాయింట్ల శిఖరాన్ని అధిరోహించింది. తాజాగా 702 పాయింట్లు పెరిగిన ఈ సూచి 72,038 పాయింట్ల వద్ద ముగిసింది. ఇదేబాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 21,600 పాయింట్లస్థాయిని మొదటిసారిగా దాటేసింది. 213 పాయింట్ల భారీలాభంతో 21,655 పాయింట్ల వద్ద ముగిసింది. గతవారం ప్రథమార్థంలో చవిచూసిన నష్టాల నుంచి మార్కెట్ సులభంగా కోలుకోవడమే కాకుండా కొత్త రికార్డుస్థాయిల్ని చేరిందని, అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం తగ్గుతున్న కారణంగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న ఆశాభావంతో శాంటా ర్యాలీ జరుగుతున్నదని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. డిసెంబర్ డెరివేటివ్ కాంట్రాక్టులు గురువారం ముగియనున్నందున, మార్కెట్లో కొంతమేర ఒడిదుడుకులు చోటుచేసుకోవచ్చని హెచ్చరించారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) బుధవారం రూ.2,926 కోట్ల నికర పెట్టుబడులు చేయగా, దేశీయ ఫండ్స్ రూ. 192 కోట్ల స్వల్ప విక్రయాలు జరిపినట్టు స్టాక్ ఎక్స్ఛేంజీల ప్రాథమిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## అల్ట్రాటెక్ సిమెంట్ టాప్

తాజా ర్యాలీలో సెన్సెక్స్ షేర్లలో అన్నింటికంటే అధికంగా అల్ట్రాటెక్ సిమెంట్ 4.23శాతం ఎగిసింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, భారతి ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లార్సన్ అండ్ టూబ్రో, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు 1-3 శాతం మధ్య లాభపడ్డాయి. మరోవైపు ఎన్టీపీసీ, టెక్ మహీంద్రాలు స్వల్పంగా నష్టపోయాయి. మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లకు సైతం కొనుగోలు మద్దతు లభించింది. దీంతో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.41 శాతం బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0. 20 శాతం చొప్పున పెరిగాయి. వివిధ రంగాల సూచీల్లో భారీగా మెటల్, ఆటో ఇండెక్స్‌లు 1.33 శాతం చొప్పున ర్యాలీ చేశాయి. కమోడిటీస్ ఇండెక్స్ 1.19 శాతం, టెక్ సూచి 0.96 శాతం, ఐటీ ఇండెక్స్ 0.68 శాతం, కన్జూమర్ డ్యూరబుల్స్ సూచి, క్యాపిటల్ గూడ్స్ ఇండెక్స్‌లు 0.67 శాతం శాతం చొప్పున పెరిగాయి. యుటిలిటీస్, పవర్, సర్వీసుల సూచీలు నష్టపోయాయి.

## ప్రపంచ మార్కెట్లు పాజిటివ్

యూఎస్ మార్కెట్లు మంగళవారం లాభాలతో ముగిసి, బుధవారం కడపటి సమాచారం అందేసరికి పాజిటివ్‌గా ట్రేడవుతున్నాయి. అమెరికా సూచీల్లో ఇప్పటికే నాస్‌డాక్, డోజోన్స్‌లు ఆల్‌టైమ్ రికార్డుస్థాయిని చేరగా, కీలకమైన ఎస్ అండ్ పీ-500 ఇండెక్స్ 2 శాతం దూరంలో ఉన్నది. ఇక ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్‌లు లాభాలతో ముగిసాయి. యూరప్‌లోని బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ మార్కెట్లూ పెరిగాయి.

## పీఎస్‌యూ బ్యాంక్‌లు బుల్లిష్

బుల్స్ పార్టీలోకి పీఎస్‌యూ బ్యాంక్‌లు కాస్త ఆలస్యంగా చేరాయని, ప్రస్తుత ట్రేడింగ్ శ్రేణి నుంచి అవి బ్రేక్‌అవుట్ చేసే అవకాశాలున్నాయని జేఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ టెక్నికల్ హెడ్ రాహుల్ శర్మ అంచనా వేశారు. పీఎస్‌యూ బ్యాంక్‌లు ప్రస్తుతం పటిష్టంగా కన్పిస్తున్నాయని, ప్రైవేట్ బ్యాంక్‌లు క్యాచ్‌అప్ చేసే ఛాన్స్ ఉన్నదని చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్లు గత రెండు సెషన్లుగా ఇండెక్స్ ఆప్షన్లను కొంటున్నారని, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో లాంగ్ పొజిషన్లు కొనసాగిస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో గురువారం సైతం నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీలు పెరుగుతాయని అంచనా వేశారు.

## 4 రోజుల్లో రూ.11 లక్షల కోట్లు

వరుసగా నాలుగు ట్రేడింగ్ రోజుల్లో జరిగిన మార్కెట్ ర్యాలీతో ఇన్వెస్టర్ల సంపద భారీగా రూ.11.11 లక్షల కోట్ల మేర పెరిగింది. బీఎస్ఈలో లిస్టయిన మొత్తం కంపెనీల మార్కెట్ విలువ గత గురువారం నుంచి ఈ బుధవారం వరకూ రూ.11,11,599 కోట్లు పెరిగి రూ.3,61,31,598 కోట్లకు చేరింది.



## ఎస్బీఐ డిపాజిట్లపై వడ్డీ పెంపు అర శాతం వరకు పెంచిన సంస్థ

**హైదరాబాద్,**

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) డిపాజిట్‌దారులకు శుభవార్తను అందించింది. రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేట్లను అర శాతం వరకు సవరించింది. ఎస్బీఐ వెబ్‌సైట్ సమాచారం ప్రకారం పెరిగిన వడ్డీరేట్లు బుధవారం నుంచి అమలులోకి వచ్చాయి. పది నెలల తర్వాత వడ్డీరేట్లను పెంచడం విశేషం. చివరిసారి ఫిబ్రవరి 2023లో డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. దీంతో 7 రోజుల నుంచి 45 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేటును 50 బేసిస్ పాయింట్లు సవరించడంతో వడ్డీరేటు 3 శాతం నుంచి 3.50 శాతానికి చేరుకున్నది. అలాగే 46 నుంచి 179 రోజుల లోపు డిపాజిట్లపై వడ్డీరేటును పావు శాతం పెంచిన బ్యాంక్..180 నుంచి 210 రోజుల లోపు డిపాజిట్లపై రేటుని కూడా పావు శాతం సవరించింది.

**ఎస్బీఐ అమృత్ కలశ్ స్కీం కాలపరిమితి పెంపు**

ప్రతిష్ఠాత్మకంగా ఎస్బీఐ బ్యాంక్ జారీ చేసిన ఎస్బీఐ అమృత్ కలశ్ స్కీం కాలపరిమితిని వచ్చే ఏడాది మార్చి 31 వరకు పొడిగించింది. 400 రోజుల కాలపరిమితి కలిగిన ప్రత్యేక డిపాజిట్ స్కీంపై 7.10 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. అలాగే సీనియర్ సిటిజన్లకు 7.60 శాతం వడ్డీని చెల్లిస్తున్నది.

## మళ్లీ రూపీ డౌన్

### ఒక్కరోజే 15 పైసలు పతనం

### రూ.83.34 వద్దకు చేరిక

**ముంబై,**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. బుధవారం ఒక్కరోజే ఏకంగా 15 పైసలు దిగజారి 83.34 వద్దకు పడిపోయింది. దేశం నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులతోపాటు బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరుగుతున్న డిమాండ్.. రూపాయిని దెబ్బతీసింది. ఈ క్రమంలోనే దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కదలాడినా ఆ ప్రభావం ఫారెక్స్ మార్కెట్‌పై పడలేదని ట్రేడర్లు చెప్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల ఒడిదుడుకులపై మదుపరుల్లో ఆందోళనలు, ఎర్ర సముద్ర మార్గంలో సాగే అంతర్జాతీయ వర్తక లావాదేవీల్లో అంతరాయం సైతం రూపీని కోలుకోకుండా చేశాయని వారు అభిప్రాయపడుతున్నారు. ఇక బుధవారం ట్రేడింగ్‌లో ఒకానొక దశలో రూపీ విలువ 83.20 స్థాయికి కోలుకోగా, మరోసారి 83.35కు పతనమైంది. చివరకు 83.34 వద్ద నిలిచింది. దీంతో మంగళవారం నాటి ముగింపుతో పోల్చితే 15 పైసలు నష్టపోయినెట్టైంది. మంగళవారం సైతం 3 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే. దీంతో వరుస రెండు రోజుల్లో 18 పైసల విలువను రూపీ దిగజార్చుకున్నెట్టైంది.

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు సీనియర్ కాంగ్రెస్ నాయకులను శాలువా, పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ , పిసిసి ప్రధాన కార్యదర్శి కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ మొ: వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామరక్షాన్ని, దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశం కోసం నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు లాంటివారు అనేక సంక్షేమ పథకాలు ఈ దేశ ప్రజలకు అందించారని కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్ ఈరపాక నరసింహ పక్షాల జగన్మోహన్ , వడిచెర్ల కృష్ణ యాదవ్ నాయకులు బీస్కుంట్ల సత్యనారాయణ, దేవరకొండ నరసింహ చారి, కాలేరు వినోద్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి తాహెర్, ఎండి మజాహర్, ఆబెద్ అలి, తాడూరి నరసింహ ముల్తానిషా, డాకూరి ప్రకాష్, వాసం జీవన్, పెంట అర్జున్, జంగిటి వినోద్, కాలే నాగరాజు, పార్వతి మల్లేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

# విదేశాలలో ఉద్యోగాలకు ఈనెల 30 న ఖమ్మంలో ఇంటర్వ్యూలు

### –జిల్లా ఉపాధి కల్పనశాఖాదికారి కొండపల్లి శ్రీరామ్



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ జర్మనీ యూఏఈ నందు పనిచేయుటకు ఉపాధి కలిపించేందుకు ఉపాధి కల్పనా శాఖ ఆద్వర్యంలో ఈ నెల 30 న ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ కాలేజీ టేకులపల్లి) ఖమ్మం నందు నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి కల్పనశాఖాదికారి కొండపల్లి శ్రీరామ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సదావకాశాన్ని అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.టాంకాం కంపెనీ నందు టెన్త్ ఇంటర్ డిగ్రి బీఎస్సీ నర్సింగ్ హోటల్ మెనేజ్మెంట్ లలో ఎదైనా విధ్యార్హతలు కలిగి ఉండి 18–45 ఏండ్ల వయస్సు వారు అర్హులన్నారు.జీతం 1.5 నుండి 1.8 లక్షల ప్యాకేజీలు ఉంటాయన్నారు.విదేశాలలో ఉద్యోగాల పట్ల ఆసక్తి గల యువతీ యువకులు 30 న ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిపికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోగలరని సూచించారు.

# పాలకుర్తిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం గోపాలపురం లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, కాంగ్రెస్ గవర్నమెంట్ ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ప్రజా పాలన ఆర్ గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి ఒక్కరు శ్రద్ధగా చూస్తూ ఏ ఒక్కరి దరఖాస్తు కూడా వదిలిపెట్టొద్దన్నారు. ఈరోజు నుండి ప్రారంభమైన ప్రజా పాలనలో ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ఉంటుందన్నారు. ప్రజలందరూ వారి వారి వివరాలను అందజేయాల్సిందిగా తెలిపారు. రేషన్ కార్డులో పేరు లేని వారు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రజలు ఎలాంటి సమస్యలున్న ఆ కౌంటర్లో లిఖితపూర్వకంగా రాసియ్యాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డిపి ఓ రంగాచారి సిబ్బంది ఉన్నారు.

# ఖమ్మంలో తుమ్మల గెలుపుతో తిరుపతిలో మొక్కు చెల్లించిన బమ్మిడి శ్రీనివాస్



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరానికి చెందిన యాదవ సంఘం జిల్లా నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం అసెంబ్లీలో తుమ్మల నాగేశ్వరరావు విజయం కోసం అహర్నిషలు కృషి చేశారు.ఖమ్మంలో భారీ మేజార్టీతో తుమ్మల నాగేశ్వరరావు విజయం సాదించి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి గా భాధ్యతలు చేపట్టిన సంధర్భంగా బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ కోరిక నేరవేరినందుకు తిరుపతి వెళ్ళి తల నీలాలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

# పార్వతి రాజేష్ కు సముచిత స్థానం

### – ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నియామకం



అదిలాబాద్/ అక్షిత బ్యూరో

మంచిర్యాల జిల్లా కు చెందిన సీనియర్ పాత్రికేయులు పార్వతి రాజేష్ కు సముచిత స్థానం దక్కింది. ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన నియామకం అయ్యారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి నుండి నేటి వరకు రాజేష్ జర్నలిస్టుల సమస్యల పై క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ జర్నలిస్ట్ జేఏసీ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన వంతు బాధ్యతలు నిర్వహించి ఉద్యమంలో పాల్గొన్నారు .రాష్ట్రంలో జిల్లా లో సహచర జర్నలిస్టుల సమస్యలపై పార్వతి రాజేష్ అనేక విధాలుగా వివిధ పోరాటాలు కొనసాగించారు .ఏ రిపోర్టర్ కైనా.. ఏం సమస్య వచ్చినా.. ప్రతిస్పందిస్తున్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ప్లాట్లు, అక్రిడిటేషన్ ల పారదర్శకంగా కేటాయించాలని పలుసార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందించారు. ఈ క్రమంలోనే ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు రాజేష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు కట్టబెట్టారు. ఈ సందర్భంగా పార్వతి రాజేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో పూర్తి చేస్తానని చెప్పారు. ఈ పదవికి ఎంపిక చేసిన యూనియన్ జాతీయ అధ్యక్షులు కే. కోటేశ్వర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు రాజు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాపాలనతో ఆరు గ్యారెంటీలు











యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ఆయన వలిగొండ మండలం నాతాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నాతాళ్లగూడెంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించడం ఎవరూ అనుకోలేదని, ఇది ధైర్యం కలిగిన ప్రభుత్వమని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీలపైనే మొదటి సంతకం చేశారని, ముఖ్యమంత్రి చెప్పింది చేస్తున్నారని, తెలంగాణ వాసులకు మంచి రోజులు వచ్చాయని, ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని, గతంలో ఆరోగ్యశ్రీ వైద్య సహాయం క్రింద ఉన్న 5 లక్షలను పది లక్షలకు పెంచారని, రెండు గ్యారెంటీలు మొదలయ్యాయని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులో కోరిన విధంగా రైతుభరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలుచేయడం జరుగుతుందని, విద్యాసంస్థలు మొదలైనప్పుడు విద్యావికాసం పథకం అమలు జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన అంటే అధికారులు మీ మధ్యకు రావడమని, ఆరు గ్యారెంటీలు అందరికీ చేరాలని, సమాజంలో అంతా బాగుండాలని, అతి పేదవాని నుండే పథకాలు అమలు కావాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పరిశీలన చేసి అవసరమైన చోట బ్రిడ్జిల నిర్మాణం చేపడతామని, రోడ్ల పనులు మిగిలినపోయిన, ఆగిపోయిన చోట పనులు చేపడతామని, మట్టి రోడ్లను బిటి రోడ్లుగా మార్చడం జరుగుతుందని, సాగునీరు కాల్వలకు సంబంధించి అవసరమైన నిధులు తెచ్చి కాలువలను వెడల్పు చేయడం గుర్రపు డెక్కను తొలగించడం చేస్తామని, కోవిడ్ వలన క్యాన్సిల్ అయిన బస్సులను పునరుద్ధరిస్తామని, బస్సులు గ్రామాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని, అందరికి మంచి మేలు జరిగే కార్యక్రమాలు చేస్తామని అన్నారు.జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు మాట్లాడుతూ. ... ప్రభుత్వమే మీముందుకు వచ్చి ఏఏ పథకాలు కావాలని అడుగుతున్నదని, ఈరోజు నుండి వచ్చే జనవరి 6 వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 5 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా దరఖాస్తులు అందించేందుకు రాలేకపోతే ఆందోళన చెందనవసరం లేదని, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటుతో దరఖాస్తులు తీసుకొంటామని, 6 వ తేదీ వరకు కూడా ఎవరైనా దరఖాస్తు ఇవ్వలేకపోతే సంబంధిత తహశీలుదారు కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు నింపలేని వారి కోసం హెల్ప్ డెస్క్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు ప్రారంభమయ్యాయని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం క్రింద 1672 రకాల జబ్బులకు 5 లక్షల నుండి పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.గ్రామ సభలో తొలుత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం జరిగింది. అనంతరం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఎంపిపి రమేశ్ రాజు, జడ్పిటిసి పద్మా అనంతరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, మండల అభివృద్ధి అధికారి గీతా రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లేశం, ఎంపిటిసి నర్సింహ్మా, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి గ్యారంటీలు ... ఎంపిపి పుట్టల సునీత కృపయ్య




వేములపల్లి, అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలవద్దకు పాలనను తెచ్చిందని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీత కృపయ్య అన్నారు. గురువారం మండలంలోని అన్నపురెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేసే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరి నుండి నుంచి గృహలక్ష్మి, రైతు భరోసా, మహాలక్ష్మి ,అభయహస్తం, గృహజ్యోతి ,పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తుఫారంతో పాటు సంబంధిత ఆధారపత్రాలను జత చేసి అధికారులకు ఇవ్వాలని కోరారు. జనవరి ఆరో తేదీ వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మండల తహసీల్దార్ శ్రీనివాస శర్మ ఎంపిఓ సంగీత, పంచాయితీ కార్యదర్శి రామయ్య తోపాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన భేష్... గార్లపాటి జ్యోతిలక్ష్మి




మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలంలో ప్రజా పాలన విజయవంతంగా నిర్వహించామని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం నిర్వహించిన ప్రజాపాలనలో 393 మంది 5 గ్యారంటీలపై దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మండలంలోని కొత్తపేటలో తాను ఎఇఇ మౌనిక, తక్కెళ్ళపాడు తండాలో తహసిల్దార్ హరిబాబు, ఎఇ ఆదినారాయణ, రుదరారంలో ఎంపిఓ వీరారెడ్డి? డిటి రఘు, కుంతకింది తండాలో ఎస్ఎ సిహెచ్ భరద్వాజ్, ఎపిఓ కళావతి, జాలుబాయితండాలో ఎఇ ఆర్ డబ్లుఎస్ ఎఇ, ఎపిఓ శేషయ్యలు నిర్వహించారని తెలిపారు. తక్కెళ్లపాడు తండాలో 92, కొత్తపేటలో 90, కుంటకింది తండాలో 66, రుద్రారంలో 80, జాలుబాయితండలో 65మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.




# పేదల సంక్షేమానికై ప్రజా పాలన...ఎమ్మెల్యే బిఎల్ఆర్






మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

పేద ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీలకు కార్యక్రమం మిర్యాలగూడ పట్టణంలోని ఒకటో వార్డ్ చైతన్యనగర్ లోలాంచనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు.అనంతరం వార్డ్ సభలో బిఎల్ ఆర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 6 జనవరి వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ ల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలన్నారు. నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం జిల్లా అంతట విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు అభయ హస్తం 5 గ్యారంటీలకు కోసం దరఖాస్తులను అందజేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. మిర్యాలగూడ పట్టణంలోని 2,3,4,5,6,8 వార్డ్ లలో సభలకు హాజరై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో బి చెన్నయ్య కమిషనర్ పూర్ణచంద్రరావు ఒకటో వార్డు కౌన్సిలర్ షాగా జయలక్ష్మి జలంధర్ రెడ్డి, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రవి నాయక్, మంత్రాల రుణాల్ రెడ్డి,చల్లా నాగమ్మ, మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్, నియోజకవర్గం, మండల స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, పి ఆర్టియు(టిఎస్) రాష్ట్ర నాయకులు, ఎస్వి గార్డెన్ ఫంక్షన్ హాల్ అధినేత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ, అంబటి క్రిష్ణ, అవుట శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ స్థానిక పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు తిని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిందని దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలందరినీ ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. రాష్ట్రంలో గడిల పాలనను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలందరికీ న్యాయం జరిగేందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో 6 గ్యారెంటీలను అమలు చేసే దిశగా ముందుకు పోతున్నదన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులైన చిరుమర్రి కృష్ణయ్య, ఇనాయత్ అహ్మద్ ఖాన్ లను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ ఒన్ టూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు, పొదిల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ఎస్ఐయు జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మేడ సురేందర్రెడ్డి,ఆవుల బక్కరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజహరుద్దీన్, ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఇంజమూరి లలిత, ఓబిసి పట్టణ అధ్యక్షులు జానపాటి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల సురేష్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, నీరుకాంటి నారాయణ, అబ్దుల్లా, విష్ణు, ఫర్వీస్ బొంగరాల కిరణ్, నూకపంగా మోహన్, నక్క నగేష్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అభయ హస్తం పథకాలు అందుతాయి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పథకాలను కోసం డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవు :ఎమ్మెల్యే

అక్షిత న్యూస్ రాయపర్తి



పార్టీలకు అతీతంగా ప అర్హులకు అందరికీ కాంగ్రెస్ పార్టీ అభయహస్తం గ్యారెంటీలు అందుతాయని, పథకాలను ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి అన్నారు.గురువారం రాయపర్తి మండలం జయరామ్ తండా గ్రామపంచాయతీలో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారెంటీ పథకాలు అందుతాయని దీనికోసం ఏ ఒక్కరికి డబ్బులను చెల్లించాల్సిన అవసరం లేదని , ఎవరైనా పథకాలను ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే తమను సంప్రదించాలని, అలా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యారెంటీ పథకాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో అధికారులు వివరిస్తారని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధి కోసమే తాము రాజకీయాలకు వచ్చామని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపిటీసీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే దేశ స్వాతంత్ర్యం

## జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం



వేములపల్లి, అక్షిత ప్రతినిధి :

మండలకేంద్రంలో ఎన్ ఎస్ యుఐ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాటలు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసి, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిచింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశం కోసం మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలను సైతం బలి దానం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరూ కలిసి పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి కోటేష్, దైద గిరి, పులి రాజా, దైద శ్రీకాంత్, మనోజ్, మధు, పుట్టల సురేష్, సైదులు శ్రీను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దమెతరి పుట్టల వెంకన్న, జవ్వాజి లింగనర్సు కోట బోరింగు సైదులు, సులేమాన్, అబ్బాస పాల్గొన్నారు.



# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చు





## జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డా ఎం ఏ మరియాదాస్.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో గురువారం నాడు (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ అథారిటీ) %డ% (నెగోషియబుల్ వేర్ హౌస్)లపై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమములో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ డా ఎం ఏ మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు. మరియు పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ డి నరేశ్ మాట్లాడుతూ రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. మరియు గోదాములో నిల్వ చేసిన ధాన్యాన్ని ఆశించే చీడపీడలు మరియు వాటి యాజమాన్యం, అలాగే ఎలుకలు ఎర మందును ఎలా చేసుకోవాలో రైతులకు తెలియచేశారు. అనంతరం రైతుల బృందంను నేరెడుచేర్ల లో గల స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను సందర్శి%శి%ప చేసి ధాన్యం నిల్వ యాజమాన్యం గురించి ప్రాక్టికల్ గా అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఏ కిరణ్, యస్ ఆర్ యాఫ్ అనిల్ మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకి వచ్చిన అధికారుల కు వినతి పత్రం అందజేత

## ప్రజల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలి.

## సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ .




గరిడేపల్లి అక్షిత న్యూస్.

గరిడేపల్లి మండల పరిధిలో గల అబ్బి రెడ్డి గూడెం గ్రామం లో ప్రజా పాలన కి వచ్చిన అధికారులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్ కె యాకుబ్ మాట్లడుతూ గరిడేపల్లి పల్లి మండలం కేంద్రం నుండి లక్ష్మి పురం గ్రామం వరకు బి టి రోడ్డు మరల వేయించాలి, అని 11/కేవీ విద్యుత్ వైర్లు ఇండ్ల మీద నుండి వెళుతున్నాయి అని వాటి వలన తరుచు ప్రమాదలు సంభవిస్తున్నాయి అని దాన్ని తొలగించాలని అలాగే అబ్బి రెడ్డి గూడెం గ్రామ పరిధిలో ఉన్న చేపల చెరువు కి ఫిడర్ ఛానెల్ ఏర్పాటు చెయ్యాలి అని తద్వారా ఎండాకాలం లో నీళ్లు సంవృధి గ ఉండటం తో పాటు గ్రౌండ్ వాటర్ కూడ పెరుగుతాయి అని అన్నారు. ప్రజా పాలన లో ప్రజా సమస్య లు అన్ని పరిష్కారం చెయ్యాలి కోరారు . ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వనజ ఇరిగేషన్ డి ఇ శ్రీనివాస్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సర్పంచ్ చిలక కాషాయ్య ఫీల్డ్ అసిస్టెంట్ సైదాభి రంజాన్తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తులు 10 వేల 502 వచ్చాయి...!

## జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య...!!



జనగామ, అక్షిత ప్రతినిధి:

ప్రజా పాలన ఆరు గ్యారంటీల కార్యక్రమంలో జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో గురువారం రోజు నుండి 28, డిసెంబర్,2023 నుండి జనవరి 06, 2024 వరకు షెడ్యుల్ నిర్వహించగా, జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో జనగామ నియోజకవర్గం లో 4,745 దరఖాస్తులు వచ్చాయి. పాలకుర్తి నియోజకవర్గం లో 2284 దరఖాస్తులు వచ్చాయి. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 3473 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మొత్తము దరఖాస్తులు 10 వేల 502 వచ్చాయని, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. జనగామ జిల్లాలో జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలందరూ హాజరై వారి వారి దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.

# డాక్టర్ మునీర్ కు అరుదైన గౌరవం

## జనయేత్రి ఫౌండేషన్ సేవకుడు డాక్టర్ మునీర్ కు దక్కిన వైద్యరత్న పురస్కారం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

వైద్య, విద్య రంగాలలో పేద ప్రజలకు అనునిత్యం సేవలందిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ సేవలను గుర్తించి గురువారం హైదరాబాదు చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఇందిరా కళా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీ, గానాలహరి, జాతీయ సాహితీ, కళా ప్రతిభ అవార్డుల ప్రదానంలో భాగంగా సేవవైద్యరత్న అవార్డును గౌరవ అతిథి, ముఖ్య అతిథులు సినీ నటుడు నిర్మాత పసునూరి శ్రీనివాసులు, డాక్టర్ వి.గౌతమ్ రాజు అవార్డు అందజేశారు. వారిచే అవార్డు రావడం సంతోషకరంగా ఉందని మునీర్ అన్నారు. జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో చేసే సేవలను గుర్తించి అవార్డు అందించిన ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పేద ప్రజలకు జనయేత్రీ ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తూ ఉంటామన్నారు. అవార్డు జనయేత్రి కుటుంబ సభ్యులు, దక్కుతుందని వారు తెలిపారు.




# ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల ఇన్చార్జిగా మాతంగి సంజీవ.



గరిడేపల్లి అక్షిత న్యూస్.

ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల ప్రకారం హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపంగా కాటమయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గరిడేపల్లి మండల ఇన్చార్జిగా మాతంగి సంజీవను నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెటి లక్ష్మణ్ మాదిగ నియామక పత్రం అందజేశారు. మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో సంఘాన్ని బలోపేతం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధనకై పాపన్న నాయకత్వంలో పనిచేయటానికి మేము సిద్ధంగా ఉన్నాము గ్రామ గ్రామాన సంఘాన్ని బలోపేతం చేసి మాదిగ ఉపకులాల హక్కులకే సంఘం ఏ పిలుపునిచ్చిన మేం ముందుంటామని పేర్కొన్నారు. జిల్లాలోని ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరికంటి అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పిట్ట నాగార్జున మాతంగి వినోద్ పిట్ట రమేష్ ఆలంపల్లి వినయ్ పిట్ట చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటిని ఆరుతడి పంటలకు పొదుపుగా వాడుకోవాలి : కార్యనిర్వాహక ఇంజనీర్ రమేష్ బాబు

అక్షిత న్యూస్ రాయపర్తి

యస్. ఆర్. యస్, పి. స్టేజ్ –2 కాల్వల ద్వారా వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న ఆయకట్టుకు యాసంగి పంటకు జనవరి 8వ తారీఖు నుండి మార్చి 30 వ తారీకు వరకు ఆరుతడి పంటల కోసం వారబంది పద్ధతిలో నీటిని విడుదల చేయనున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ రమేష్ బాబు తెలిపారు. తక్కువ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులందరూ నీటిని వృధా చేయకుండాఅత్యంత పొదుపుతో వాడుకోవలసినదిగా ఆయన కోరారు.శ్రీరాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్ మరియు ఇతర రిజర్వాయర్లలో తగినంత నీటి లభ్యత లేక పోవటం వలన కాల్వలు చివరి భూములకు సరిపడా సాగునీటిని అందించలేమని తెలిపారు. కాలువల చివరి భూములకు నీరు ఇచ్చే అవకాశం లేనందువలన కాల్వ చివరి భూముల రైతులు ఎవరైనా బావులు, బోరు సదుపాయము ఉన్నవారు. మాత్రమే చివరి భూములలో కాల్వ నీటిపై ఆధారపడకుండా ఆరుతడి పంటలు వేసుకొనగలరని సూచించారు.

## బ్యాంకు ఖాతా నంబర్ పొందుపర్చ లేదు.

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు ఫార్మ్ లో బ్యాంకు ఖాతా నంబర్ కాలం లేకుండా ఉంది. గత ప్రభుత్వం రైతు బంధు పథకం మొత్తాన్ని రైతు బ్యాంకు ఖాతా ద్వారా వానాకాలం, యాసంగి పంటలకు 10,000 రూపాయలు చెలించింది. నూతనంగా పాలనలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా పేరిట రైతుకు 15,000 రూపాయలు చెల్లిస్తామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కింద రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి కింద రు5,000లు పరోక్షంగా చెల్లిస్తే బ్యాంకు ఖాతా నంబర్ అవసరం. అలాంటప్పుడు ఫార్మ్ లో పట్టాదారు పాస్ బుక్ నంబర్, ఆధార్ కార్డు నంబర్, ఫోన్, సెల్ నంబర్ కాలం ఉండగా బ్యాంకు ఖాతా నంబర్ పొందుపర్చ లేదు. మరి ప్రత్యక్షంగా చెల్లించే అవకాశం ఉంటె ఖాతా నంబర్ అవసరం లేదని మరీ ఏ విధానంలో చెల్లింపులు ఉంటాయనేది అర్థం కావడం లేదని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా దరఖాస్తులో బ్యాంకు ఖాతా నంబర్ కాలం పొందు పర్చాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. అదేవిధంగా దరఖాస్తు ఫారాలను కౌన్సిలర్స్, ఓడి పోయిన కౌన్సిలర్స్ ఎక్కువ ఫారాలు తీసుకుని పోవడంతో కొన్ని వార్డులలో ఫారాల కొరత ఏర్పడింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



## హొయలొలికించే అందాలతో మంత్రముగ్ధుల్ని చేస్తున్న అమృత అయ్యర్..



## ఇన్‌స్టా పిక్స్‌తో గ్లామర్ షో.. బ్లాక్ సారీలో సారా టెండూల్కర్ జిగేల్



క్రికెట్ సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ కొత్త లుక్‌లో కేక పుట్టిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ స్టేటస్‌లో ఆమె పోస్టు చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ లెహంగా సారీలో సారా స్టన్నింగ్ లుక్‌తో అదరగొడుతోంది. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో సారా తన అందాలను ప్రదర్శించింది. క్రిస్మస్ వేడుకల్లో తన ఫ్రెండ్స్‌తో పాల్గొన్న ఆ బ్యూటీ ఇప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.సారా ధరించిన బ్లాక్ సారీని జేడ్ ఎంకే కంపెనీ డిజైన్ చేసింది. ఫ్రెండ్స్‌తో పార్టీలో ఆమె ఫోటోలకు స్టయిలిస్ ఫోజులిచ్చింది. ఫోటోషూట్ కోసం తన కురులను ఓ బన్‌లా అలంకరించుకున్నది. డైమెండ్ చెవి రింగులు, బ్రేస్‌లెట్స్‌ను సారా వేసుకున్నది. ఇక మేకప్‌లోనూ సారా స్పెషల్‌గా కనిపించింది. రోజ్ గోల్డ్ ఐస్, పింక్ లిప్స్‌తో సారా అట్రాక్టివ్‌గా కనిపిస్తోంది.బ్యాక్‌లెస్ బ్లౌజ్ వేసుకున్న సారా.. అభిమానుల్ని థ్రిల్ చేస్తోంది. బాలీవుడ్ నటి స్టయిల్‌లో ఆమె దివా అవతారంతో అందర్నీ మెస్మరైజ్ చేసింది. బ్లాక్ కలర్ సారీని కట్టుకోవడంతో ఆమెను ఓ ఫ్యాషన్ ఐకాన్‌గా చిత్రీకరిస్తున్నారు. ఇన్‌స్టాలో పోస్టు చేసిన గ్లామర్ ఫోటోలకు లైక్‌లు వేలల్లో వచ్చేస్తున్నాయి. చాలా కూల్ స్టయిల్స్‌తో సారా తన మోడలింగ్ స్కిల్స్‌ను తాజా ఫోటోల్లో చూపించింది. ఇన్‌స్టాలో సారాకు 60 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.



## యానిమల్ భామకు బంపర్ ఆఫర్

'యానిమల్' సినిమాతో రాత్రికి రాత్రి స్టార్ హీరోయిన్ అయిపోయింది త్రిప్తి డిమ్రి. ప్రస్తుతం ఆమెకు హిందీతోపాటు తెలుగు, తమిళ భాషల్లోనూ అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓ అద్భుతమైన అవకాశం ఈ ముద్దుగుమ్మని వరించినట్టు బాలీవుడ్ సమాచారం. బాలీవుడ్‌లో 'ఆషికీ' ఫ్రాంచైజీని ఇష్టపడని వాళ్లు ఉండరు.త్వరలో 'ఆషికీ 3' రానున్నదని టాక్. అందులో కథానాయికగా త్రిప్తి డిమ్రి ఖరారైనట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో భావోద్వేగాలతో కూడిన అద్భుతమైన పాత్ర త్రిప్తిని వరించిందట. ఆమె కూడా ఓకే చెప్పినట్టు తెలుస్తున్నది. కార్తీక్ ఆర్యన్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నట్టు సమాచారం. ఇవిగాక తెలుగులో తారక్, రవితేజల సరసన కూడా త్రిప్తి నటించనున్నది తెలిసింది.

## గాలి వార్తల్ని ఎందుకు నమ్ముతారు?

ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శంతను, శ్రుతిహాసన్ కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి పెళ్లిపై గతంలో చాలా వార్తలొచ్చాయి. అయితే వాటన్నింటినీ శ్రుతి ఖండించుకుంటూ వచ్చింది. తాజాగా శ్రుతి, శంతన్ల వివాహం జరిగిపోయినట్టు ఓ మీడియా ప్రముఖుడు ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించాడు. దాంతో అదే నిజమనుకొని కొన్ని ఛానల్స్ కథనాలు కూడా ప్రసారం చేశాయి. ఈ నేపథ్యంలో శ్రుతికి స్పందించక తప్పలేదు. ' నాకు ఇంకా పెళ్లి కాలేదు. అన్ని విషయాలనూ అందరితో పంచుకునే నేను పెళ్లి గురించి మాత్రం ఎందుకు దాస్తాను? నేను చెబితే అది నిజమవుతుంది. ఎవరుపడితే వాళ్లు నా పెళ్లి గురించి మాట్లాడితే అది నిజం ఎలా అవుతుంది? అసలు ఇలాంటి గాలి వార్తలను ఎందుకు నమ్ముతారు?' అంటూ రుసరుసలాడింది శ్రుతిహాసన్. ఇక శ్రుతిహాసన్ చేస్తున్న సినిమాల విషయానికొస్తే.. ఈ ఏడాది వాల్తేరువీరయ్య, వీరసింహారెడ్డి, సలార్ సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది శ్రుతి. ప్రస్తుతం అడివిశేషు 'డెకాయిట్'లో నటిస్తున్నది.



# కోదాడలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





## ఇందిరా గాంధీ కన్న కలలను సాధించుకుందాం.

## టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా పార్టీ జెండా ను కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కన్న కలలను సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాధించుకుందామని అన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరాగాంధీ కుటుంబం కన్న కలలను త్వరలోనే తెలంగాణలో అమలు చేసుకుందామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని. ధనిక రాష్ట్రమని చెప్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్ళి ప్రజల నెత్తిపై పెను భారాన్ని మోపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రోటోకాల్ పాటించి గౌరవపదంగా నడుచుకోవాలని సూచించారు త్వరలోనే ఆరు గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు అధైర్య పడొద్దు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు బషీర్ భాయ్ చింతలపాటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ సామినేని ప్రమీల పె%శీ%డం వెంకటేశ్వర్లు రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పబ్బా గీతాదేవి రామినేని శ్రీనివాసరావు అల్తాఫ్ హుస్సేన్ ఎజాజ్ బాగ్దాద్ బాయిజాన్ బాబా రజనీకాంత్ దేగ శ్రీధర్ షమ్మీ పంది తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం విడ్డూరంగా ఉంది.



**సిద్దిపేట డిసెంబర్ 28 అక్షిత న్యూస్.**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించవా అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు, అంతేకాకుండా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రజా ప్రతినిధిగా హరీష్ రావు పై ఉంది ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందడం హరీష్ రావు కి ఇష్టం లేదా ప్రజలందరూ హరీష్ రావు చేస్తున్న విషయాలను గమనిస్తున్నారు అని అనడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొనకపోవడం విడ్డూరంగా ఉందని. సిద్దిపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని ఓవైపు చెబుతూనే మరోవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా బిఆర్ఎస్ నాయకులు వివరిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉండి బాధ్యతగా వ్యవహరించాల్సిన నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకరించవా అని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నచ్చకుంటే ఆయన బేషరత్తుగా రాజీనామా చేయాలని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు కూడా ఇదే వ్యవహార శైలిని చూపిస్తున్నారని ఇప్పటికైనా నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడంతో జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు వారి పదవులకు రాజీనామా చేసుకోవాలని అన్నారు. ఎవరు పాల్గొన్న పాల్గొనకపోయినా అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి అర్హులైన వారికి అందేలా చూస్తామని అన్నారు. సిద్దిపేటలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఆయా పథకాలకు దరఖాస్తులను తీసుకువెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ మహేష్ సుధాకర్ నాగరాజ్ నవాజ పాల్గొన్నారు.

# రామ్ నరేష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ప్రజా పాలనకు పెద్ద ఎత్తున హాజరైన స్థానిక జనం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోని 123 డివిజన్లో గల హైదర్నగర్ గ్రామంలోని రామ్ నరేష్ నగర్ కమ్యూనిటీ హాల్లో ప్రజా పాలన కార్య క్రమంలో భాగంగా గురువారం రోజు ఇక్కడి స్థానికులు రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ,పింఛను గృహలక్ష్మి,వృద్ధాప్య పింఛను,వికలాంగుల పింఛన్ల వంటి ఎన్నో ఆరు గ్యారెంటీలలోని ఒకే కుటుం బానికి చెందిన దరఖా స్తులను పూర్తి చేసి ఇక్కడికి వచ్చిన అధికారులకు అందజేసేం దుకు బారులుగా నిలబడి పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున న్యూసెన్స్ జరిగే అవకాశం ఉన్నదని ముందుగానే భావించిన కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ వెంకటేష్ నేతృత్వంలో ఇక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల అంతా సమయంగా దరఖాస్తులు చేసుకోవడం కనిపిం చింది.ఆయా విభాగాలకు అందజే సేందుకు క్యూలలో నిలబడి అందిం చడం జరిగింది.హైదర్నగర్ డివిజన్ లోని కొన్ని బస్తీలు అపార్ట్మెంట్లలో బిఎల్ఓగా విధులు నిర్వహిస్తున్న సూర్యం లావణ్య ఆర్పిఓలుగా ఉన్న లతా మేడం,జ్యోతిలతో పాటు వి ద్యుత్ సంబంధించిన అధికారులు లైన్మెన్ మహంకాళి, శేఖర్లు డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ప్ర జా పాలన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయా శాఖల అధికారులను కలిసి ప్రతి పథకాన్ని దరఖాస్తు చేసుకొని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది భాగ్యనగర్ కాలనీ జలమం డలి మేనేజర్ ప్రశాంతి కాలనీ వాసు లు కృష్ణారెడ్డి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి ...మధి రెడ్డి యుగంధర్ రెడ్డి.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



అభయ హస్తం ప్రజాపాలన లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్(120) లోని శ్రీ శ్రీ నగర్,చరబండ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్,రాజు కాలనీ కమ్యూనిటీ హాల్,ఫిరోజ్ గుడా కమ్యూనిటీ హాల్ లో దరఖాస్తుల స్వీకరణను గురువారం పరిశీలించిన ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాము అని అన్నారు.అందులో భాగంగా రెండు పథకాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి.మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు చేయడానికి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టాము. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కంటేస్టీడ్ కార్పొరేటర్ రాజు ముదిరాజ్,టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ సూరజ్ తివారి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,డివిజన్ ఉపాధ్యక్షులు మాదరిశ్రీనివాస్, బాలరాజు, ఖాదర్,ముత్యాలు ముదిరాజ్,ముక్తర్, ఏ.ఈ రషీద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ కు ఎప్పుడు తాళమే..!

## ఆందోళనలో పేద ప్రజలు

## ప్రజా పాలనలకు ఆధార్ తప్పనిసరి అయింది

## ఆధార్ సెంటర్లు ఎప్పుడు తీస్తారని.?ఆందోళనలో ప్రజలు...!!




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల ఆఫీసులో ఉన్న ఆధార్ సెంటర్ కు ఎప్పుడు తాళమే వేసి ఉండడంతో నిరుపేద ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆధార్ కార్డులు అప్డేట్( సవరణ) చేసుకోవాలన్న, తమ పిల్లలకు నూతన ఆధార్ కార్డులు తీసుకునే అవకాశం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆధార్ కార్డ్ సెంటర్ ను ఏ రోజు ఓపెన్ చేస్తారో అని 26 గ్రామల ప్రజలు మండల ఆఫీసు వద్దకు వచ్చి చూసి ఆధార్ సెంటర్ ను చూసేసరికి దానికి తాళం వేసి ఉండేసరికి నిరాశకు గురవుతున్నారు . పలు గ్రామాల ప్రజలు 10 నుండి20 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఆధార్ సెంటర్ వద్దకు వచ్చి చూసేసరికి దానికి తాళం వేసి ఉంటుంది. దాని గురించి వివరణ ఎవరిని అడిగినా ఎవరు చెప్పడం లేదు. సమాధానం ఎవరినడగానో తెలియక ఆధార్ కార్డ్ అప్డేట్ ఎలా చేసుకోవాలో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. బచ్చన్నపేట మండల కేంద్రం నుండి జనగామ కు 17 కిలోమీటర్లు వెళ్లి కొంతమంది మాత్రమే ఆధార్ కార్డ్ సవరణను చేసుకోగలుగుతున్నారు. ఎప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో ఆధార్ తప్పనిసరి కావడంతో మరి నూతన ఆధార్ కార్డులు మరియు ఆధార్లో కొన్ని చేర్పులు మార్పులు చేయాలంటే ఎలా చేయాలో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ఆధార్ కార్డ్ సెంటర్ ను ఓపెన్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి.. ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసంకృషి చేస్తుందన్నారు.138 ఏళ్ల చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు దేశానికి ప్రాణం ఇచ్చిన ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ సరి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరి రెడ్డి మల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ రామన్నపేట జడ్పిటిసి లక్ష్మి జగన్మోహన్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్ ఎంపీటీసీలు వనం హర్షిని చంద్రశేఖర్ మొహమ్మద్ రెహాన్ మండల కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ మందడి రవీందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజిరెడ్డి పూస బాలకృష్ణ కొత్తపెల్లి అబ్రహం కుమార్ మొహమ్మద్ నాసర్ మొహమ్మద్ అకరం కేసుదాస్ వెంకటేష్ గోదాసు భాస్కర్ అయ్యాడపు నర్సిరెడ్డి దినముల సందీప్ బట్టి సంతు మహిళ మండల అధ్యక్షురాలు గాదే శోభ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గురజాల మహేష్ రెడ్డి ఎం ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోటే క్రాంతి ఎండి అజార్ లవణం సాయి అనిల్ గోదాసు సాయి గంగాపురం ప్రవీణ్ శేఖర్ లంకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేర్యాల,డిసెంబర్ 28 అక్షిత ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన సంవత్సర 2024 క్యాలెండర్లు కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం లో ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెండె శ్రీకాంత్,జిల్లా కార్యదర్శి మజార్,టైగర్ అభేదలి భాయ్, లూర్దు, సామ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితంపై నాటక ప్రదర్శన విజయవంతం చేయండి

## కొడంగల్ నియోజకవర్గం అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు యు రమేష్ బాబు


**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**




తాండూర్ మున్సిపాలిటీలో నేడు సాయంత్రం ఐదు గంటలకు అంబేద్కర్ జీవిత%శీ%పై నాటక ప్రదర్శన కాబట్టి అంబేద్కర్ వాదులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు వివిధ ప్రజల సంఘాల నాయకులు అందరూ హాజరై అంబేద్కర్ జీవిత చరిత్ర అయినా చేసిన పోరాటాలు మన బావి బావి భవిష్యత్తులను కొరకు చేసిన పోరాటాలను చూసి ఆయనకు అడుగుజాడల్లో నడవడానికి మంచి కాన్ఫిడెంట్ తో ఆలోచన వేసినా నాటక ప్రదర్శన విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను. నాటక ప్రదర్శన నిర్వహిస్తున్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరానందం తెలిపారు అభ్యర్థిగా జాత బృందం సభ్యుల ఆధ్వర్యంలో నాటక ప్రదర్శనం ఉంటుంది సాయంత్రం ఐదు గంటల లోక సకాలానికి చేరుకొని గంగారాని గార్డెన్లో నాటక ప్రదర్శన చేరుకోగలరు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ప్రజా పాలనతో ఇందిరమ్మ రాజ్యం



వార్త 2లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 29 డిసెంబర్ 2023 | పేజీలు : 8


# ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన



### ఉమ్మడి నల్గొండ జిల్లా నోడల్ అధికారి, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ ఆఫీసర్, ఆరోగ్య శాఖ డైరెక్టర్ నల్గొండ పట్టణం ఆర్.వి. కర్ణన్ అన్నారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఐదు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను గురువారం నల్గొండ పట్టణం పానగల్ లో 1వ వార్డు, డైట్ కళాశాలలో 5వ వార్డు, 21 వార్డులకు సంబంధించిన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులతో ఆయన మాట్లాడి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తు ఏ విధంగా పూరించాలి వారికి ఆయన వివరించారు. స్త్రీలు, పురుషులు, వృద్ధులు, వికలాంగులు, ఇతర విభాగాల వారీగా వచ్చిన దరఖాస్తుదారులతో కౌంటర్ల వారిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దరఖాస్తుదారులకు అధికారులు విధిగా దరఖాస్తు పూరించేటప్పుడు సమగ్ర వివరాలు చదివి వినిపించి దరఖాస్తులోని పథకం వారిగా వివరాలను దరఖాసుదారుల వద్ద సేకరించి ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని వివరాలను పూరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలతో పాటు అభయహస్తం గ్యారంటీ పథకాలు పొందేలా దరఖాస్తు దారులు ఆయా పథకాల వద్ద ఎదురుగా టిక్ మార్క్ చేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద అర్హులు రూ.2500 ల ఆర్థిక సహాయం దగ్గర టిక్ ...మిగతా 2లో



## అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చేందుకు ప్రజాపాలన

వార్త 7లో



## నిజమైన ప్రజాపాలన ఇదే

వార్త 8లో

## ప్రజల వద్దకు ప్రజాపాలన



వార్త 2లో



## పాలన మరింత చేరువ

### గ్యారంటీలకు దరఖాస్తులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్

వార్త 8లో

## పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ





## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

వార్త 8లో

# ప్రజా పాలనతో ఇందిరమ్మ రాజ్యం

### రాష్ట్ర సంపద... ప్రజలకు అంకితం
### మాది ప్రజల ప్రభుత్వం
### అర్హులందరికీ ఆరు గ్యారంటీలు
### అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలనను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

తమ ప్రభుత్వం ప్రజల చేత ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్ర సంపదను ఏ ఒక్క వర్గానికో, ఏ ఒక్కరికో కాకుండా, ప్రజలకు అంకితం చేసి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ప్రజాపాలన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఓ వర్గానికి, ఒక వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం తమది కాదని, రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేసే ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడిచిన దశాబ్ద కాలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని గుర్తు చేశారు. రెండు పడక గదుల ఇళ్ల కోసం పేద కుటుంబాలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూశాయన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికె తమ ప్రభుత్వం ప్రజల చెంతకే వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేపట్టిన కార్యక్రమమే ప్రజాపాలన అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. "ఒక వర్గానికి, ఒక వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం కాదు మాది... తెలంగాణ బిడ్డలై ఉండి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరు 6 గ్యారెంటీలు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చు సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షత ప్రదర్శించబోము... అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు కచ్చితంగా అందిస్తాం" అని భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. ఆరు గ్యారంటీల అమలుతో రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ కర్తవ్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రకటించినట్టుగానే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసి తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఆచరణాత్మకంగా చాటి చెప్పామన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ముగిసిన గంట వ్యవధిలోపే అదే ప్రాంగణంలో రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడానికి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి జరుగుతున్నదని వెల్లడించారు. అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కోసం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నట్లు చెప్పారు. నేటి నుంచి జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఎవరు ఇబ్బందిపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన తెలంగాణలో మొదలైందన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను పాదయాత్ర చేసిన సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారని వివరించారు. ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఉన్న రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలతో పాటు ప్రతి సంస్థ, వ్యవస్థ నా కోసమే ఉందన్న భావన ప్రతి పౌరుడికి కలిగించే బాధ్యతగా ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్య పాలన ఉంటుందన్నారు. నాడు పాదయాత్రలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ కు వచ్చిన సందర్భంగా ఇండ్లు లేని పేద ప్రజలు తనను కలిశారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామని ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునే లబ్ధిదారుడికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నుంచి వచ్చే నెల 6 వరకు ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీల లబ్ధి కోసం ప్రజలు దరఖాస్తులు ఇవ్వొచ్చని, ఒకవేళ అందుబాటులో లేనివారు ఈ వారం రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డులలో ఉన్న అధికారులకు దరఖాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ%శీ% చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరించబడునని తెలిపారు. (డిసెంబర్ 31 జనవరి 1 సెలవు రోజులు మినహా) అభయహస్తం 6 గ్యారంటీల కొరకు కుటుంబం నుండి ఒకే దరఖాస్తూ మాత్రమే సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రసీదు పొందాలని పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలి అనే నిబంధన లేదు, ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చు, వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దు, అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు రశీదు, దరఖాస్తు నంబర్ భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి తీసుకున్నా దరఖాస్తులను అధికారులు జాగ్రతగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు సజావుగా జరగాలని, ఆయా అధికారులు, బృందాలు ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వీకరించాలన్నారు. సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ హన్మంతు, స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, సీపీఓ సౌమ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్ కిరణ్, ఎంపిపి రేఖ మహేందర్, జెడ్పీటీసీ బీంగీ దాస్, సంబంధిత అధికారులు, లబ్దిదారుల పాల్గొన్నారు.





# ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన





(మొదటి పేజీ తరువాయి)

మార్క్ చేయాలన్నారు. అదేవిధంగా 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వద్ద టిక్ మార్క్ చేసి, గ్యాస్ కంపెనీ పేరు, నెంబరు, సిలిండర్ల సంఖ్య నమోదు చేయాలన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా భూముల వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని వారు, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం వద్ద టిక్ మార్క్ చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారు ఆయా వివరాలు తెలపాలన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 ల యూనిట్ల గృహ విద్యుత్ వినియోగం వివరాలు, చేయుత పథకంలో భాగంగా దివ్యాంగులు, వృద్ధాప్య, వితంతు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళ, మొదలుకు వారు పెన్షన్ల కోసం దరఖాస్తులు ఆయా విభాగం వద్ద విధిగా టిక్ మార్క్ చేయాలన్నారు. దరఖాస్తు పూరించేటప్పుడు అధికారులు దరఖాస్తుదారుల వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. అదేవిధంగా విధిగా దరఖాస్తుదారులకు రసీదును అందించాలని ఆయన ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో 48 వార్డ్ లలో 48 టీమ్ లు మున్సిపల్,అంగన్ వాడి, మెప్మా, ఆశాలతో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు,ఈ నెల 28 నుండి 6 వరకు పని దినాల్లోఆయా వార్డ్ ల్లో దరఖాస్తులు స్వీకరణ చేస్తారని అన్నారు.పది టీమ్ లు ప్రత్యేకంగా అన్ని వార్డ్ లలో పర్యటిస్తారని అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఎస్.పి.డి.సి. ఎల్.ఎస్.ఈ.చంద్ర మోహన్,5వ వార్డ్ కౌన్సిలర్ పున్న గణేష్, 12 వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి. క్రిష్ణ...

మేడ్చల్,అక్షిత బ్యూరో :

దుందిగల్ పురపాలక పరిధి మల్లంపెట్. పలు వార్డులలో తెలంగాణ ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం భాగంగా. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలో పాల్గొన్న దుందిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ఈ సందర్భంగా. ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన ధరఖస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు. అనంత స్వామి, శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, నాయకులు నందు, రాము, వెరేష్, సురేష్, కుమార్, శ్రీనివాస్, సతీష్, ప్రేమేష్, ప్రకాష్ మరియు మునిసిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యాసా కృష్ణకుమారి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం యసా లక్ష్మీనరసయ్య (డాబా )శాంతమ్మ జ్ఞాపకార్థము సుమారు 5 వేల రూపాయలు విలువచేసే క్రీడా సామాగ్రి ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మార్కు కి అందజేసినారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు ఆడుకోవటానికి ఆటల పరికరాలు వాలీబాలు ఇచ్చినందుకు వారు చూపిన దాతృత్వం వెలకట్టలేనిదని ఈ విధంగా క్రీడాకారులకు విద్యార్థులనకు సహాయ సహకారాలు అందజేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందన తెలియజేసినారు.పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ రంజాన్ మాట్లాడుతూ యాస కృష్ణ కుమారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక పాఠశాలలో వారు సహాయ సహకారాలు అందిస్తున్నారని మంచి సేవా దృక్పదం ఉన్నవారని వారు మా పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రమణ వెంకటేశ్వరరావు అంజనా దేవి ధనలక్ష్మి మైబు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# ఆరు గ్యారెంటీల పథకాలకు నగర ప్రజలు దరఖాస్తులు చేయాలి-మైనార్టీ నేత చోటాబాబా



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల పథకాలు కు నగర ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత చోటాబాబా అన్నారు.నిన్న ఖమ్మం నగరంలో 10 మరియు 11డివిజన్లో ప్రజాపాలన ధరఖాస్తు దారులకు దగ్గరుండి రాయించి దరఖాస్తు ప్రక్రియలో సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నాయకులు చావ నారాయణరావు నాగుల్ మీరా తదితురులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భవ దినోత్సవం




అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం 28

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్ అబ్బ సాని యాదగిరి యాదవ్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పురపాలకలో ప్రజా పాలన ప్రారంభం..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ.కార్యక్రమంలో భాగంగా. దుందిగల్. పురపాలక పరిధిలో.చైర్పర్సన్. సుంకరి కృష్ణవేణి కృష్ణ.25వవార్డు యందు కార్యక్రమాన్ని.ప్రారంభించి. అదేవిధంగా.పదో వార్డు యందు మల్కాజ్గిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాష్. కౌన్సిలర్ బొంగునూరి నవిత శ్రీనివాసరెడ్డి.తో కలిసి దుండిగల్ పురపాలక కమిషనర్ కే. సత్యనారాయణ రావు.గండి మైసమ్మ. తాసిల్దార్ టీ. సుచరిత. ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అదేవిధంగా దుందిగల్ పరిధిలోని అన్ని వార్డుల యందు ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని కౌన్సిలర్స్ వార్డ్ ల యందు ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు...




# ప్రజా పాలన పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

అదిలాబాద్/ అక్షిత బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ఆరు గ్యారంటి పథకలను మండల గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ సోషల్ మీడియా ఇంఛార్జి గాయక్వాడ్ విశ్వబోధి అన్నారు. ఈ సందర్భంగా ఇచ్చోడ లో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతి కార్యాలయాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దగ్గరుండి అవగహన కల్పించాలని దరఖాస్తు దారులకు సహాయకులుగా ఉండాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ నమోదు చేయించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాహుల్,అవినాష్,ప్రతికార్, శిల్పకార్ ,రాహుల్ ఇతరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ గడీల పాలన పోయి-కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చింది-డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి



చేర్యాల,డిసెంబర్ 28 అక్షిత ప్రతినిధి:

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం చేర్యాల పట్టణంలోని అన్ని వార్డులలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై పరిశీలించారు.ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల తర్వాత అధికారంలోకి రాగానే తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి రాగానే వందరోజుల సమయంలోపు అన్ని పథకాలను అమలు చేసిందని, అర్హులైన వారందరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన,గడీల పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు, ఆగం రెడ్డి,కౌన్సిలర్లు చెవిటి లింగం,తుమ్మలపల్లి లీల సంజీవులు, ఉడుముల ఇన్నమ్మ భాస్కర్ రెడ్డి, సందుల సురేష్, ముస్త్యాల తారా యాదగిరి, నాయకులు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజు యాదవ్, ఎండీ ఖాజా,దాసరి శ్రీకాంత్, గద్దల మహేందర్ మరియు తోళ్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ అవిర్భవ దినోత్సవం

వరంగల్, అక్షిత బ్యూరో:

దేశాయిపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఈరోజు దేశాయిపేట గ్రామం 12వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ కార్పొరేటర్ పూర్ణ ప్రసన్న ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్ను నూతన్ బాబు అధ్యక్షతన కాంగ్రెస్ డివిజన్ ఎలక్షన్ ఇంచార్జ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కంకల సదానందం ముఖ్యఅతిథిగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ జన్ను ఆదామ్, బసనబోయిన సాంబయ్య వనపర్తి శ్రీను,మాజీ డివిజన్ అధ్యక్షులు గిన్నారం రాజు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను సుధాకర్, దామెర రమేష్ జన్ను బాబు, కొత్తూరు సునీల్, కలకోట్ల చిరంజీవి, జన్ను రవి, చేతల్ల రాహుల్, తాళ్ల సుధాకర్ ( సుక్కి), జన్ను సుధాకర్ మహిళా నాయకురాలు జన్ను ప్రమీల, వినోద, పద్మ, మరియు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ పెద్దలు జన్ను ఇసాక్, జన్ను సోలమన్, సుశిరాజు, ఏసు పాదం, వైట్, జన్ను జయకర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ గ్రామంలోని మహిళా భవన్ లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట




సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, నాయకులు రవీందర్, ఆశగారి లక్ష్మణ్, చుక్క రెడ్డి, ఎల్లయ్య, బిల్లే శ్రీనివాస్, సురేష్, నరసింహ, అశోక్, బాలయ్య, ఆశయ్య, క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న సాయి కుమార్ గౌడ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన రత్నపు ఎల్లమ్మ అనే మహిళ కొద్ది రోజుల క్రితం ఇంట్లో కాలు జారీ కిందపడటంతో తల వెనుక భాగంలో బలమైన గాయం అయి మెదడు లో బ్లేడ్ కార్ట్ అవ్వడంతో వారి కుటుంబ ఆర్ధిక పరిస్థితి భాగ లేకపోవడంతో ఆసుపత్రి ఖర్చుల కోసం మానవత్వం తో గ్రామ వాసి ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ వారికి రూ.5000/- ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంపల రామచంద్ర రెడ్డి, మద్దపురి ఐలయ్య, గోగు హరిప్రసాద్, కునూరి నరేష్, కునూరి రాజు, ఎండీ ఇమామ్, మేడి అంజి, నేరేటి మల్లేష్, కందగట్ల భాస్కర్, ఎండీ. మొహిన్, బైకాని మల్లేష్, గోగు సురేష్, బొడ్డుపల్లి లింగయ్య, జెల్లా శ్రీనివాస్, అంతటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..ఎమ్మెల్యే...

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో 132.జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్ వార్డ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద సందర్శించి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద



మాట్లాడుతూ ధరఖాస్తుదారులు అర్హులైన ప్రతీ ఒక్క సంక్షేమ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్లు మల్లయ్య, నాగరాణి గార్లతో పాటు 132 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, గుమ్మడి మధుసూధన్ రాజు, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్, మల్లేష్, విజయ హరీష్, నదీమ్ రాయ్, ఏసు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన. గొట్టిముక్కల వెంకటేశ్వరరావు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ లో మందుల శివకుమార్ ఆధ్వర్యంలో మీసేవ గ్రౌండ్ వద్ద గల రాజ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని, దగాపడ్డ తెలంగాణ ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,అన్నారు. ఈ కార్యక్రమంలో 122 డివిజన్ అధ్యక్షులు, భాషి పాక యాదగిరి, ఏకంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏక్నాథ్ దున్గే,వెంకటయ్య,వెంకట్ యాదవ్,రాజు,విష్ణు, దాన్,బస రము,పరశురాం,మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన దరఖాస్తు స్వీకారణ కేంద్రాలలో దరఖాస్తు స్వీకారణ లని పర్యవేక్షించిన కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ కేంద్రాలకు ఈ రోజు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ వెళ్లి, దరఖాస్తుల స్వీకారణ పక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, మన కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలోను, మాదాపూర్ వార్డు కార్యాలయంలోను, కొత్తూగూడ కమ్యూనిటీ హాలులోను ఈ యొక్క ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని, పేద, మధ్య తరగతి ప్రజలకు మంచి చెయ్యాలనే ఉద్దేశ్యంతో, ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 ఆర్థిక సహాయం, 500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేయూత పథకం ద్వారా వృద్దాప్య, వితంతు, ఒంటరి మహిళలకు, డయాలసిస్ రోగులకు, కుల వృత్తుల వారికీ ఆసరా పెన్షన్ ద్వారా పెన్షన్ అందిచడం వంటి పథకాలను అందిచడం జరుగుతున్నదని అన్నారు. కావున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కూడా ఈ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ కార్యక్రమం ఈ రోజు నుండి వచ్చే నెల 6వ తారీఖు వరకు కొనసాగుతుందని అన్నారు. కొండాపూర్ డివిజన్లో మరి కొన్ని కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించటం జరిగిందని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో వార్డుల వారీగా ప్రజా పాలన కార్యక్రమం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో నియోజకవర్గ గ్రామాలలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఆరు సంక్షేమ పథకాల పత్రాలను నమోదు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగినది ప్రజలంతా ప్రజా పాలన సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారు ఆరు గ్యారెంటీలను దరఖాస్తులో ఫిలప్ చేసి వార్డులలో సంబంధిత అధికారులకు అందించాలని వారు కోరారు.



# మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి





## విద్యార్థులకు విద్యార్థులపై వివక్షతను రూపుమాపాలి

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా సాధికారత అవరోధాల నుంచి అవకాశాల వైపు అనే అంశం పైన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఓయూ రీసర్చ్ స్కాలర్ మరియు ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మమత హాజరయ్యారు మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని విద్యార్థులలో చూపుతున్న వివక్షతను విడనాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థినులు సమాజం పట్ల సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు విద్యార్థులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని అన్నారు అదేవిధంగా కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని అన్నారు స్కాలర్షిప్ రాక ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని అన్నారు విద్యా వ్యవస్థలో ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు నూతన విద్యా విధానం వల్ల విద్యార్థులకు అనేక విధాలుగా నష్టం కలుగుతుందని కాబట్టి దానిని రద్దు చేయాలని విద్యార్థులు అందరూ కలిసి చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడికి తరలి రావాలని అన్నారు విద్యార్థినిలు అందరూ కూడా సావిత్రిబాయి పూలేను ఆదర్శవంతంగా తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మమత మాట్లాడుతూ మహిళలందరూ సమాజంలో ఉన్నత రంగాలలో ఎదగాలని అన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా స్త్రీలందరికీ సమాన హక్కులు కల్పించాలని సమాన వేతనాలు కల్పించాలని అన్నారు మహిళలకు పార్లమెంటులో సమానంగా కూర్చోవాలని అన్నారు మహిళలు అభివృద్ధి చెందకుండా దేశం అభివృద్ధి చెందదు కాబట్టి మహిళల జీవితాల్లో సమాజంలో మార్పు రావాలని అన్నారు మహిళలు చదువుకోకుండా అభివృద్ధి చెందకుండా సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది అందుకే మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాబట్టి సమాజంలో మహిళలపై ఎలాంటి దాడులు జరిగినా ముందుగా అమ్మాయిల పైనే ప్రభావం చూపుతుంది కాబట్టి మహిళలు ఎన్నో నిర్బంధాలను తట్టుకొని అమ్మాయిలు అనేక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ అక్షిత కో కన్వీనర్ జ్యోతి ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గురువారం 28 నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనకు సంబందించి పోలీస్ బందోబస్తు, ప్రజా పాలన నిర్వహణ తీరును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురు వారం పరిశీలించారు. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం, పలివెల్పుల గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షణ చేయడంతో పాటు ఈ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేయటానికి వచ్చిన




వృద్ధమహిళలతో కొద్ది సేపు ముచ్చటిస్తూ దేని గురించి దరఖాస్తు చేసుకుంటున్నావు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

## విశ్వవిద్యాలయాలపై సమీక్ష చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రంలోని 13 రాష్ట్ర విశ్వవిద్యాలయంలో నెలకొని ఉన్న పరిస్థితులపై సమీక్ష నిర్వహించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి జీవం పోసి ఉద్యమ కేంద్రాలుగా నిలిచిన విశ్వవిద్యాలయాలు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నిస్తేజంగా మారిపోయినాయి కాబట్టి మళ్లీ గత వైభవాన్ని సంతరించుకునే విధంగా మీ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నిర్వహణకి కావలసిన బడ్జెట్ నిధులు బ్లాక్ గ్రాంట్ అభివృద్ధి నిధులు సరిపోయినంతగా కేటాయించలేదు కేటాయించిన నిధులను కూడా పూర్తిగా విడుదల చేయలేదు విశ్వవిద్యాలయాలలో బోధన బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టలేదు కాంట్రాక్ట్ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కారం కాలేదు నాన్ టీచింగ్ డైలీ వేజ్ లం సం క్యాజువల్ రిటైర్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వము పరిష్కరించలేదు విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచలేదు హాస్టల్ సౌకర్యాలు మెరుగుపరచలేదు కాబట్టి విశ్వవిద్యాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ డాక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల సమర్పణ పై ఆందోళన వద్దు: బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు వారం రోజుల పాటు గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్లలో దరఖాస్తుల స్వీకరించబడును. (డిసెంబర్ 31,జనవరి 1 సెలవు రోజులు మినహా)అభయహస్తం 6 గ్యారంటీల కొరకు కుటుంబం నుండిఒకే దరకాస్తూ మాత్రమే సమర్పించాలి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గడప గడప కు వెళ్లి దరఖాస్తు ఫారాల, అందజేత, స్వీకరణ ఉండదు. ఆయా డివిజన్లలో ఏర్పాటుచేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రసీదు పొందాలి.డివిజన్ లలో ఏర్పాటు చేసిన నిర్దేశిత కేంద్రాల్లో ఫారం స్వీకరిస్తాం. బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ తీసిన ఫారం ద్వారా కుడా దరఖాస్తు చేసుకోవచ్చు.బల్దియా వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలోని ఏ కేంద్రం లోనైనా పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించవచ్చు రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలి అనే నిబంధన లేదు, ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చు వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దు, అందజేసే ప్రతి దరఖాస్తు ను స్వీకరిస్తాం.దరఖాస్తుదారుల నుండి జిరాక్స్ కేంద్రాల యాజమాన్యాలు పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటు కేసులు నమోదు చేస్తామన్నారు.

## విద్యార్థుల కు షూ, టై బెల్ట్ ల పంపిణి

**చేర్యాల,డిసెంబర్ 28 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం నాగపురి గ్రామ ఎస్సీ కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాల లో గురువారం హెచ్ఎం బాపు రెడ్డి ని అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో 20 మంది విద్యార్థుల కు సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ అమల దంపతులు షూ,టై బెల్టు లను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా భాస్కర్ రెడ్డి స్నేహ, నైనిక రెడ్డి లు విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించారు. మా పాఠశాల విద్యార్థులకు సహకారాన్ని అందించిన విజయ్ దంపతులకు మరియు భాస్కర్ రెడ్డి స్నేహ, నైనిక రెడ్డి లను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సంతోషి కర్ణాకర్, కదవేర్గు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, జంక్ ఛైర్మెన్, రాజు,జాన్ లు మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆరు పి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప దేవాలయంలో ఈనెల 30 నుండి వార్షికోత్సవ వేడుకలు... ముస్తాబైన ఆలయం...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**





కూకట్ పల్లి వివేకనంద నగర్ కాలనీ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో 32వ వార్షకోత్సవ పూజా కార్యక్రమాలు ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో హంగు ఆర్భాటాలతో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమాలను ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఇక్కడి ఆలయంలో అరుణ్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ప్రాంతాలకు చెందిన వేలాదిమంది అయ్యప్ప భక్తులు ఇక్కడ జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొంటుంటారు. వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఇట్టి పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, హరిహరపుత్రుని సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితుగా వస్తోంది. ఈనెల 30వ తేదీ శనివారం నాడు ఉదయం 9 గంటలకు108 కలశములతో అయ్యప్ప స్వామి కి అభిషేకం సాయంత్రం కూకట్ పల్లి కాలనీ పుర వీధుల్లో ఏనుగు అంబారి ఊరేగింపు మహొూత్సవం ఆదివారం నాడు 18 కలశములతో మహా పడి పూజా మరియు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. అదే రోజు రాత్రి అంబారి ఊరేగింపు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# కూకట్ పల్లి లో ఘనంగా జనార్ధన్ రెడ్డి వర్ధంతి వేడుకలు...




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మాజీ సీఎల్పీ దివంగత నేత పీజేఆర్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని పీజేఆర్ ఫౌండేషన్ కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కర్క నాగరాజ్ ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూకట్పల్లి యంల్ఏ మాధవరం కృష్ణారావు విచ్చేసి పిజెఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షపతిగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ స్వపక్షం అయిన విపక్షం అయిన ప్రభుత్వాలతో అలుపెరుగనిపోరాటం చేసిన ప్రజానాయకుడు పి.జనార్ధనరెడ్డి అని పేర్కొన్నారు.అసెంబ్లీలో తెలంగాణా ప్రాంతానికి సంబందించిన సమస్యలను సభ దృష్టికి తెచ్చిన గొప్ప నాయకులు పిజెఆర్ అని పార్టీలకు అతీతంగా పిజెఆర్ ని ఇష్టపడతారని హైదరాబాద్ మహానగరంలో వేలాది మంది పేద ప్రజలకు ప్రభుత్వం నుండి పట్టాలిపించిన ఘనత పిజెఆర్ దే నని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు,బిఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య,తూము శ్రీనివాస్రావు,సతీష్ఆరోరా,అంబటి శ్రీనివాస్, అంబేద్కర్ నగర్ బస్తీ మాజీ అధ్యక్షులు కర్క స్వామి,కర్క డాకయ్య, శారదారెడ్డి, బషీర్,జిల్లా గోపాల్, కర్క రవీందర్,భాశెట్టి నర్సింగరావు, కర్క శివశంకర్,దినేష్,కేబుల్ శ్రీను,తూము మనోజ్, సాధు ప్రతాప్ రెడ్డి,తూము వేణు,తూము వినయ్,తూము సంతోష్,సతీష్ రెడ్డి, రఘు,సప్పిడి భాస్కర్, రాచమళ్ళశేఖర్ గౌడ్, సునీల్ యాదవ్, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు,పీజేఆర్ అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రజలకు నిత్యం సేవకునిగా ఉంటా.!

## ఇందిరమ్మ రాజ్యం తోనే పేదలకు లబ్ధి.!
## ప్రజా పాలనతో సంక్షేమ పథకాల అమలు.!
## 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం.!
## అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి.!
## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వెల్లడి.!

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**






నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా నిరంతరం సేవకునిగా పనిచేస్తానని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. స్థానిక మండల పరిధిలోని నిదానపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాంగ ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదలకు లబ్ధి చేకూరుతుందని ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సంవత్సర కాలంలో ఇచ్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారుకు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. స్థానిక సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డి, తాహసిల్దార్ లాల్ బహదూర్, పంచాయతీ కార్యదర్శి సుమన్ కళ్యాణ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ఎంపీటీసీలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బలోపేతానికి కృషి చేస్తా

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మండలంలోని ఎలక్ట్రికల్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, సభ్యలను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మరిపెడ మండల ప్రయివేట్ ఎలెక్ట్రిషన్ యూనియన్ నూతన అధ్యక్షుడు బయ్య రవి అన్నారు. గురువారం మరిపెడ మండలం ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ నూతన కమిటి ఎన్నుకోగా అధ్యక్షుడుగా బయ్య రవి ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బేతమల్ల శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి పదవిలో గుగులోతు శంకర్ , జాయింట్ సెక్రటరీ పదవిలో ఉల్లోజు సుధాకర్, కోశాధికారి పదవిలో భాషిపంగు నాగరాజు, రైటర్ పదవిలో ఆంగోతు రవికుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీ పదవిలో బల్ల సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎన్నికలకు ప్రోత్సహిం చిన ప్రతి ఒక్క సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా పాలన కార్యక్రమం ప్రారంబించిన కార్పొరేటర్ సురేష్ జోషి"

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 6, గ్యారంటీల పథకాల కార్యక్రమం 13 వ డివిజన్ లోని అంబేద్కర్ ఎస్సీ కమ్యూనిటి హాల్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమనికి గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు వారితో పాటు స్థానిక కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.



# భారతీయుల వాయిస్ కోసం ఏర్పాటు చేయబడిందే కాంగ్రెస్

## -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

## -ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

భారతీయుల కోసం భారతీయుల వాయిస్ గా పనిచేయగల రాజకీయ వేదికను ఏర్పాటు చేయడం తద్వారా భారతీయుల మనోవేదనలు బ్రిటీష్ వారికి చేరతాయని భావించిన ఏ ఒ హ్యూమ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి 1885లో ఐ ఎన్ సీ ని స్థాపించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గుర్తు చేశారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూఐఎన్ సీ కి ముందు దీనిని ఇండియన్ నేషన్ యూనియన్ గా ఉండేదని తెలిపారు.భారత జాతీయ కాంగ్రెస్ ముందున్న సంస్థలన్నీ ఏదో ఒక ప్రయోజనం కోసం ఏర్పడినవే అని అవన్నీ ఏదో ఒక ప్రాంతానికి పరిమితమై స్థానిక సంస్థల పట్ల దృష్టి సారించాయి యని తెలియజేసారు.అయితే జాతీయస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించే సంస్థను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కొందరు జాతీయ నాయకులు గుర్తించి దీంతో దూరదృష్టి కలిగిన రాజకీయవేత్తలు దేశవ్యాప్త సంస్థను ఏర్పాటు చేయాలని భావించారనీ గుర్తు చేశారు. అలా ఏర్పాటు చేయబడిన భారత జాతీయ కాంగ్రెస్ నేటికీ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మనుషుల మధ్య ప్రేమానురాగాలను పంచేందుకు శత విధాల ప్రయత్నిస్తుందని తెలిపారు. నాడు ఇందిరాగాంధీ సారథ్యంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరేబి హఠావో నినాదం ఇస్తే నేడు రాహుల్ గాంధీ సోనియా గాంధీ సారథ్యంలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని తెలిపారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనలను పాటిస్తూ కాంగ్రెస్ లక్ష్యాన్ని చేరేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐఎన్టియూసి అద్యక్షులు కొత్తా సీతారాములు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు వడ్డెబోయిన నరసింహారావు



రామూర్తి నాయక్ సాధు రమేష్ రెడ్డి రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బానీ జిల్లా మైనారిటీ కిసాన్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ బోజెడ్ల సతీష్ కార్పోరేటర్లు లకావత్ సైదులు నాయక్ దుద్దుకూరి వేంకటేశ్వర్లు మలీదు వేంకటేశ్వర్లు మద్దినేని రమేశ్ నగర కాంగ్రెస్ నాయకులు మందడపు మనోహర్ నాగుల్ మీరా, పాకాలపాటి శేషగిరి కూల్ హెూమ్ ప్రసాద్ గజ్జెల్లి వెంకన్న గజ్జి సూర్యనారాయణ భానోత్ వినోద బాణాల లక్ష్మణ్ అబ్బాస్ భేగ్ గుత్తా ద్రౌపది దామా స్వరూపా సుగుణ సంపటం నరసింహారావు వడ్డె బోయిన శ్రీనివాస్ బోడా శ్రావణ్ బండి నాగేశ్వరరావు తవిడబోయిన రవి వాశిం మహమూద్ అబ్దుల్ అహద్ ముజాహిద ఆనందరావు కందుల శ్రీను బచ్చలకూర నాగరాజు అంజని కుమార్ బోజెడ్ల సతీశ్ అక్కినేని పూర్ణచంద్రరావు రమేశ్ సరోజినీ కృష్ణయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజు నుండి ప్రారంభమైన ప్రజా పాలన,( 6 )గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్న జనగామ పట్టణంలోని రెండవ వార్డు, పెంబర్తి గ్రామపంచాయతీ కార్యాలయం, దేవరుప్పుల మండలం బంజరపల్లి తండా, లింగాల గణపురం మండలం, నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల దరఖాస్తు ల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం రోజు ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి కార్యక్రమలను ప్రారంభించామనీ, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు తగిన చర్యలు తీసుకొని అన్ని ఏర్పాట్లు కల్పించామని, దరఖాస్తుదారులు ఫారాలను సంబంధిత కేంద్రాల వద్దనే తీసుకోవాలని,దరఖాస్తులు తగినన్ని అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.కొన్ని జిరాక్స్ సెంటర్లు అభ్యర్థుల



నుండి అధిక ధరలకు దరఖాస్తుల విక్రయం, దరఖాస్తుల జిరాక్స్ల ధరలు పెంచి ఇబ్బందులకు గురి చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎట్టి పరిస్థితులలో సంబంధిత కేంద్రాల వద్దనే దరఖాస్తు ఫారాలను తీసుకోవాలని ఏమైనా సందేహాలు, సలహాలు కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లావ్యాప్తంగా మూడు నియోజకవర్గాల పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు ప్రారంభమై కొనసాగుతున్నాయని అధికంగా లబ్ధిదారులు ఉన్నచోట ప్రత్యేక ఏర్పాట్లు చేసి చివరి దరఖాస్తు తీసుకునేంతవరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, డిఎస్ఓ రోజా రాణి, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, డి ఎం ఓ నరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చేందుకు ప్రజాపాలన

## -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మం నగరంలోని 29వ వార్డు ప్రొ. జయశంకర్ పార్క్ నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పాల్గొన్నారు. సభ ఏర్పాట్లు కౌంటర్లు స్వీకరించిన దరఖాస్తులు ఏ ఏ పథకాలకు సంబంధించి దరఖాస్తుల్లో పేర్కొంటున్నది కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రశీదు తీసుకుంటున్నది లేనిది ప్రజలను అడిగి రశీదు తప్పక తీసుకొని భద్రపర్చుకోవాలని తెలిపారు.కౌంటర్లలో విధులు నిర్వర్తించే అధికారులకు ప్రజల నుండి వచ్చే దరఖాస్తుల్లో అన్ని వివరాలు పొందుపర్చారా వదిలిన వివరాలు అవసరం లేదని వదిలేశారా పరిశీలించి తీసుకోవాలని ప్రజల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు.జిరాక్స్ తీసిన అప్లికేషను ఫారాలు పూరించి సమర్పించ వచ్చని తెలిపారు. సభల్లో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 62 బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వార్డులు/గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు ఫారంలు ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నామని దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి సభ వద్దకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి రైతు భరోసా గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి సభ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు దరఖాస్తు నింపడంలో అధికారుల సహాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రజల దగ్గర ఉన్న ఆధార్ రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు సమర్పించాలని ఆదాయం కమ్యూనిటీ సర్టిఫికెట్లు అడగడం లేదని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాల డాటా నమోదు చేసుకొని ప్రభుత్వం పథకాల అమలులో అర్హులకు వర్తింపజేస్తామని ఆయన అన్నారు. అర్హప్రజల వద్దకు పాలన తేవాలని వారి వద్దకు వెళ్లి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన సభ సమయంలో అందుబాటులో లేని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని 6 జనవరి వరకు తమ దరఖాస్తులు వార్డ్ గ్రామ పంచాయతీల్లో అందజేయవచ్చని ఆయన అన్నారు. షెడ్యూల్ విషయమై ముందస్తు గా టాం టాం ద్వారా స్వచ్ఛ ఆటోలు వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. అర్హులు ఒక్కరు మిగిలిపోకూడదని అర్హులందరికీ ప్రభుత్వ పథకాల .ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి జెడ్పి సిఇఓ అప్పారావు జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ ఖమ్మం 29వ డివిజన్ కార్పొరేటర్ కె. సరిత ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ప్రజాపాలన ఇదే

### 6 గ్యారెంటీలకు దరఖాస్తులు స్వీకరణ

### కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రజా పరిపాలన మొదలైందని ఉప్పల్ కార్పొరేటర్ మందుమల రజితాపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ప్రజలు అభివృద్ధికి దూరంగా, స్వేచ్ఛ లేకుండా ఉన్నారని తెలిపారు. గత పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ప్రజలు తమ ఇబ్బందులను వివరించేందుకు, అర్జీలను పెట్టుకునేందుకు అవకాశం కూడా కల్పించలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ వార్డ్ కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడారు ఆరు గ్యారెంటీల పథకాలకు అర్హులైన వారు నేరుగా ఏర్పాటు చేసిన కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఒక్క దరఖాస్తుతో అన్ని రకాల పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. సూచించిన తేదీలలో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తు తీసుకునేందుకే ఈ అవకాశం కల్పించినట్టుగా చెప్పారు. అర్హులం దరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,బోరంపేట కృష్ణ ,ఆకారపు అరుణ్ ,బాకారం లక్ష్మణ్ గారు ,తెల్కల మోహన్ రెడ్డి ,తుమ్మల దేవి రెడ్డి ,గరిక సుధాకర్ ,భాస్కర్ రెడ్డి ,ఈగ ఆంజనేయులు,లింగంపల్లి రామకృష్ణ ,స్వీట్ హౌస్ రాజ్ ,సుంకు శేఖర్ రెడ్డి ,మంద మురళికృష్ణ రెడ్డి ,పాలడుగు లక్ష్మణ్ ,గౌరిగ మహేష్ ,సి.డి .వెంకట్ ,ప్రశాంత్ రెడ్డి ,అన్వర్ ,కంచెమీద సీను ,గోవింద్ కుమార్ ,కిషోర్ ,పండ్ల బాలయ్య ,కావాలి రామ్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కోరారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో జరిగిన ఎంసిపిఐయు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఎంసీపిఐయు ఎర్ర జెండా ఎరుపెక్కిందని కష్టజీవుల కోసం నిరంతరం పరితపిస్తూ ముందుకు సాగుతుందని మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నర్సింహారెడ్డి కళలు కన్నా సమసమాజ రాజ్య స్థాపన కోసం కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఈ దిశలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమంలో ముందుకు సాగుతున్న ఎంసిపిఐయుని ప్రజలు అదరించాలన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారం కోసం ముందుకు సాగాలన్నారు.

# పాలన మరింత చేరువ






### గ్యారంటీలకు దరఖాస్తులు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డైట్ కళాశాలలో 5వ వార్డ్, 21వ వార్డు, తిప్పర్తి మండలం రాయిని గూడెం గ్రామంలో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి దరఖాస్తులను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీలలో వార్డుల వారీగా, గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీల వారిగా ఈ దరఖాస్తులను పంపిణీ చేసి, ఆయా పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి అధికారులు స్వీకరిస్తారని ఆయన



తెలిపారు. అభయ హస్తం ఐదు గ్యారంటీ లలో భాగంగాగ్యారెంటీల లో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల కోసం దరఖాస్తులు వివరాలతో అంద చేయాలని అన్నారు అదేవిధంగా కార్యక్రమాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవి, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, 5వ వార్డ్ కౌన్సిలర్ పున్న గణేష్, 12 వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు ప్రజా పాలన

## ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శ్రీకారం చుట్టారు. మిర్యాలగూడ పట్టణంలోని 1,2,3,4,5,6,8 వార్డ్ లలో పర్యటించి దరఖాస్తు దారులకు దరఖాస్తు ఫార్మ్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రజా పాలన కార్యక్రమం జనవరి 06 వ తేదీ వరకు



కొనసాగుతుంది. కావున ప్రజలు అందరూ సంయవనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట ఎక్కడ కానరాదని,



ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందని అన్నారు. అలాగే రేషన్ కార్డు లేని వారు ఎవర్రు నిరుత్సాహ పడకూడదని , రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని అన్నారు.. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ తీసుకోవాలి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్స్ శాగ నాగలక్ష్మి జలెందర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ, కాంగ్రెస్ నాయకులు మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ, అంబటి క్రిష్ణ, అవుట శ్రీనివాస్ వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .